1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శుక్రవారం | జూన్ 21, 2024 | www.navatelangana.com



ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శరత్ చంద్ర పవార్ జిల్లా కోర్టులోని ప్రధానా న్యాయమూర్తి చాంబర్లో గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజును ఎస్పీ శరత్‌చంద్రపవార్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు.

ప్రజావాణి కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలి

నవతెలంగాణ -దేవరకొండ



ఈనెల 24వ తేదీ నుండి నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని మున్సిపాలిటీ పరిధిలో సక్రమంగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ పూర్ణచంద్ర అధికారులకు సూచించారు. గురువారం మున్సిపల్ స్థాయిలో ప్రజావాణి, వర్షాకాలంలో తీసుకోబోయే చర్యల గురించి అధికారులు అడిగి తెలుసుకున్నారు .అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల ఏర్పాటును పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, ఏఈ రాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ జాఫర్ అలీ, మున్సిపల్ సిబ్బంది రవికుమార్ రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బెట్టేలతండాలో తాగునీటికి కటకట

- రెండు నెల్లుగా ట్యాంక్ వద్దనే మిషన్ భగీరథ నీళ్లు
- మండలంలో మిషన్ భగీరథ ట్యాంక్‌లు నిండక నాలుగు నెలలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

దాహార్తి తీర్చుకునేందుకు వ్యవసాయ బావుల వద్ద నుంచి తాగునీటిని తెచ్చుకుంటున్నారు. అడుగంటుతున్న భూగర్భ జలాలతో నీటి కోసం పడరాని పాట్లు పడుతున్నారు. నీళ్లు దొరక్క తండాలలో అవస్థలుపడుతున్నారు. ప్రస్తుతం బిందెడు నీటి కోసం వ్యవసాయ పొలాల బావుల వద్దకు పరుగులు పెడుతున్నారు. నీళ్లు దొరక్క రెండుమూడు రోజులకోసారి స్నానం చేస్తున్న పరిస్థితి



నవతెలంగాణ -పెద్దవూర

మండలంలోని బెట్టేల తండాలో రెండు నెల్లుగా ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు. ట్యాంక్ లోకి నీళ్లు రాక రెండు నెలలు అయింది. పైపు లైన్లు వంగిపోయి డ్యామేజీ అయ్యాయని అందుకే నీళ్లు రావడం లేదని తండా వాసులు చెపుతున్నారు. కానీ ట్యాంక్ వద్ద తవ్వి రోజుకు నాలుగు గంటలు తాగునీటిని అందిస్తున్నారు. గ్రామంలో పంచాయతీ బోరు రిపేరు చేసినా నీళ్లు రావడం లేదని ఆరోపిస్తున్నారు. దీంతో మిషన్ భగీరథ ట్యాంక్ వద్ద పైపు కట్ చేసి గ్రామస్తులు బిందెలతో నీళ్లను తీసుకెళ్తున్నారు. 'నేను ముందొచ్చిన, నేనే ముందొచ్చిన అంటూ మహిళలు గొడవలు, జుట్లు పట్టుకొని కొట్టుకుంటున్నామని మహిళలు ఆరోపిస్తున్నారు. వచ్చే మిషన్ భగీరథ నీళ్లు కొన్ని తండాలలో గ్రామాల్లో 15 నిముషాలు మాత్రమే వస్తున్నాయి. గత నాలుగు నెలలుగా మండలంలో ఏ గ్రామంలో కూడా మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిండుగా నింపలేదు. రెండు మూడు బిందెలు పట్టుకునే సరికి ట్యాంక్ లో నీళ్లు అయిపోతున్నాయి. కనీసం వాడుకునేందుకు కూడా నీళ్ల దొరకడం లేదు.సాగు, తాగు నీటి సౌకర్యాలు, రిజర్వాయర్లు, ఉన్నప్పటికీ.శాశ్వత మంచినీటి పథకాలు లేక ఏటా వేసవిలో గుక్కెడు నీటికి అల్లాడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు, ప్రజాప్రదినిధులు స్పందించి ఇంటిటికి మిషన్ భగీరథ నీళ్లు వచ్చేలా పైపు లైన్ చూడాలని కోరుతున్నారు.

ట్యాంక్ వద్ద తవ్వి రోజుకు నాలుగు గంటలు నీటినిసరఫరా చేస్తున్నాం
ఆర్ డబ్ల్యు ఎస్ -వాటర్ ఏఈ -పంకజ్ కుమార్

-పైపు ఎక్కడ కూడా పగల లేదు. ఎక్కడో మాత్రం ప్లాస్టిక్ నల్ల పైపు వంగి ఉండవచ్చు. కానీ ఎక్కడ అనేది తెలవడం లేదు.పగిలితే పగిలిన చోట తవ్వి మరమ్మత్తులు చేయవచ్చు. పైపు లైన్ వెంట జేసీబీతో తవ్వుకుంటూ చూడాలి. కొంత సమయం పడుతుంది. అయితే నీమానాయక్ తండా జంక్షన్ వద్ద తవ్వే సమయంలో పైపు లైన్‌కు అంతరాయం ఏర్పడితే మరో 30 గ్రామాలకు తాగునిటీ సమస్య ఏర్పడుతుంది. నిదానంగా పరిశీలించి పైపు లైన్ బాగుచేయడమా లేక కొత్త పైపు లైన్ వేయడమా అనేది ఆలోచిస్తున్నాము. ఏదైనా 4,5 రోజుల్లో నీటి సమస్యను పరిష్కరిస్తాము.అయితే ట్యాంక్ వద్ద తవ్వి ఉదయం రెండు గంటలు, సాయింత్రం రెండు గంటలు రోజుకు నాలుగు గంటలు పైపు ద్వారా అందిస్తున్నాం.

జెడ్పీ సమావేశం తేదీలో మార్పు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ఈనెల 21న రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ఉన్నందున నల్గొండ జిల్లా పరిషత్ చైర్మెన్ ఆదేశాల మేరకు 21 వ తేదీ నిర్వహించాల్సి ఉన్న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 22 కు మార్చినట్లు జిల్లా పరిషత్ ముఖ్యకారణ నిర్వహణ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల జిల్లా పరిషత్తు ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, రాష్ట్ర మంత్రివర్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ఇతర సభ్యులు ఈ నెల 22వ తేదీ ఉదయం 10:30 గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించే జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని కోరారు.



పోలీస్ అధికారులు,సిబ్బంది పారదర్శకంగా పని చేయాలి

- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ -నల్లగొండ

జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, సిబ్బంది అందరూ కలిసి సమన్వయంతోపారదర్శకంగా పనిచేయాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిదిలో పారదర్శకంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవరిస్తూ, సంవర్ధవంతమైన సేవలు అందజేస్తూ సత్వర న్యాయం జరిగేలా కృషి చేయాలని అన్నారు. కమ్యునిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. డయల్ 100 పై ఏదైనా సమాచారం వస్తే వెంటనే అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరించాలి అన్నారు. అదే విదంగా దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా పెడుతూ పగలు, రాత్రి పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, పీడీఎస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసు కోవాలన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, యస్బి డీఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు,సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మి నారాయణ, సీఐలు, ఎస్ఐ పాల్గొన్నారు.



ఘనంగా జానా, ఉత్తమ్‌ల జన్మదిన వేడుకలు

- వేడుకల్లో ఎంపీ, ఎమ్మెల్యే

నవతెలంగాణ -మిర్యాలగూడ

మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, రాష్ట్రమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భారీ కేకును ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు కుమార్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చెందిందన్నారు ముఖ్యంగా నల్గొండ జిల్లా అభివృద్ధిలో వీరి పాత్ర కీలకమన్నారు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం జానారెడ్డి, ఉత్తమ కుమార్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ కార్యాలయంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య,రామలింగయ్య, మహబూబ్ అలీ, గాయం ఉపేందర్ రెడ్డి పొదిలా శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, పైడిమర్రి నర్సింహ రావు, విజేందర్ రెడ్డి, చిలుకూరి బాలు, నూకల వేణుగోపాల్ రెడ్డి, బసవయ్య, ఎండి సలీం, అరిఫ్, ఎండి గౌస్, అర్జున్, యాదగిరి రెడ్డి, చలపతి రావు, పొదిలా వెంకన్న, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎల్పీ నాయకులు మాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డి, కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక గాంధీ పార్కు స్కూలులో గురువారంకేక్ కట్ చేసి స్కూలు పిల్లలకు నోట్ బుక్స్ పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి జేఏసీ చైర్మెన్‌గా జానారెడ్డి కృషి మరువలేనిదన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి కెప్టెన్ గా దేశానికి ఎనలేని సేవ చేశారని కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్య మాజీ మున్సిపల్ చైర్మెన్ మెరుగు రోశయ్య కౌన్సిలర్లు మలగం రమేష్, ఉదయ్ భాస్కర్, సలీం, కాంగ్రెస్ నాయకులు ఖాదర్, సత్యం, గోవింద్ రెడ్డి, దుర్గారావు, అంజయ్య, అశోక్, కోల వెంకన్న, వినయ్,నరేష్,సైదిరెడ్డి పాల్గొన్నారు.

పెద్దవూర : మాజీ మంత్రి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, మాజీ సీ ఎల్పీ నేత కుందూరు జానారెడ్డి 78 జన్మదిన వేడుకలను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల పల్లి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు కర్నాటి నర్సిమ్హారెడ్డి గురువారం పెద్దవూర మండల కేంద్రం లోని నాగార్జున సాగర్ హైదరాబాద్ జాతీయ రహదారి పై నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు భారీ గా తరలి రావడం తో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జనారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి శంకర్ నాయక్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పగడాల నాగరరాజు, జిల్లా నాయకులు ఉంగరాల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మెన్ గుంటుక వెంకట్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి పద్మారెడ్డి, మునిరెడ్డి, ఊరె వెంకన్నమండలం యూత్ కాంగ్రెస్ నాయకులు సల్ల హనుమంత రెడ్డి, కిలారీ మురళీ కృష్ణ యాదవ్, కర్నాటి,కర్నాటి మధు, కర్నాటి లక్ష్మారెడ్డి జాన్ రెడ్డి,కోట అంజి,నడ్డి లక్ష్మయ్య పాల్గొన్నారు.



పెద్దవూర

జానారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

జానహృదయ నేత తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, తెలంగాణ రాష్ట్ర సాధకులు, రాజకీయ కురు వృద్దులు,మాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డి 78 వ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ లోని ఆయన నివాసం లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, నల్గొండ జెడ్పి వైస్ ఛైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, జిల్లా కాంగ్రెస్ యూత్ నాయకులు గడ్డం పల్లి వినయ్ రెడ్డి గురువారం కుందూరు జానారెడ్డి ని షాలువతో ఘన సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టి బొమ్మ దహనం

నవతెలంగాణ-మిర్యాలగూడ



నీట్ పరీక్షను రద్దు చేయాలని బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక బస్ స్టాండ్ వద్ద ప్రధాని మోడీ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్ మాట్లాడుతూ నీట్ పరీక్ష పత్రాల లో అక్రమాలు జరిగాయన్నారు. వెంటనే నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మహేష్ నాయుడు, శ్రీకాంత్, మహేష్ గౌడ్, శోభన్ బాబు, సుబాని, గణేష్ రెడ్డి, హుస్సేన్, ఫిరోజ్, ఆయాజ్, ఇర్ఫాన్, నాగరాజు, ఓంకార్, తేజా, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

- ప్రతి విద్యార్థి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి
- అదనపు కలెక్టర్ పూర్ణ చంద్ర



నల్గొండ కలెక్టరేట్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి విద్యార్థి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్స వంను పురస్కరించుకొని పట్టణం లోని దేవరకొండ రోడ్డు లో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల లో గురువారం అదనపు కలెక్టర్ పూర్ణ చంద్ర, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డిఎంహెచ్ఓ కళ్యాణ్ చక్రవర్తి కలిసి విద్యార్థులకు ఆల్బెం డజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. పిల్లల శారీరక ఎదు గుదలకు సంబంధించి డీ వార్మింగ్ టాబ్లెట్స్ ఎంతగానో ఉపయోగపడ తాయన్నారు.ఈ కార్యక్రమములో భాగంగా జిల్లాలో 3,86,134 మంది 1నుండి 19 సం.ల లోపు చిన్నారులకు, బాల బాలికలకు అల్బెండజోల్ మాత్రలను జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, అంగన్ వాడి సెంటర్లు, జూనియర్ కళాశాలలు, ఒకేషనల్ కళాశాలలోని బాల బాలికలకు వేస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమం లో మునిసిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, 9 వార్డ్ కౌన్సిలర్ జానయ్య, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. పద్మ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. యల్. వేణుగోపాల్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి డా. అరుంధతి, జిల్లా మలేరియా అధికారి ఆర్. దుర్గయ్య, రాములబండ వైద్యాధికారి మహ్మద్ అబ్దుల్ జమీర్, ప్రిన్సిపాల్ డా. లలిత కుమారి, డీపీఓ సిహెచ్. ఉమా మహేశ్వరి, ఎన్‌హెచ్‌ఎం వైద్య ఆరోగ్య శాఖ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



దేవరకొండ

నులిపురుగుల నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

దేవరకొండ : నులి పురుగుల నిర్మూలన ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.గురువారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా దేవరకొండ మండలం తూర్పు పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు "అల్బెండజోల్ టాబ్లెట్స్‌ను పంపిణీ చేశారు. పిల్లలను పట్టిపీడించే అనారోగ్య సమస్యల లో నులిపురుగులు ప్రధానమైనవి అన్నారు . నులి పురుగులు పిల్లల పొట్టలో చేరి మెలిపెడుతూ వారి ఎదుగుదలను అడ్డుకుంటుందన్నారు. అనంతరం పాఠశాల బృందం ,వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ నల్ల గాసు జానీ యాదవ్, మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, డిప్యూటీ డీఎంహెచ్వో కృష్ణ కుమారి,మండల వైద్య అధికారి విజయ, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్ ,నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుకిన్నెరహరికృష్ణ,దయానంద్,వెంకటయ్యు సురేష్,నాగరాజు నాయక్, భీముడు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ విద్యార్థులు నులి పురుగుల నివారణ మాత్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గాజుల మురళి ప్రధాన ఉపాధ్యాయురాలు రేబాక, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చండూరు : జాతీయ నులిపులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సన్ షైన్ హైస్కూల్ లో గురువారం



చండూరు

ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ బ్లెస్సి విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్ లను వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు నులిపురుగులు రాకుండా సులభంగా నివారించి ఆరోగ్యవంతమైన పిల్లలకోసం ఈ టాబ్లెట్ లు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కోడి వెంకన్న, సి హెచ్ ఓ నర్సింహా రావు , వెంకట్ రమణ. ఈ ఎన్ఎం లు మహిబూబి ,మంగమ్మ ,ఆశాలు వేదవతి ,శివలక్ష్మీ ,ప్రిన్సిపల్ రవికాంత్ పాల్గొన్నారు .

ఆల్బెండజల్ మాత్రల తోనే నులి పురుగుల నివారణ ఉంటుందని ఎంపీటీసీ గొరిగే సత్తయ్య అన్నారు. గురువారం గట్టుప్పల మండలం లోని తేరేటుపల్లి గ్రామంలో నీ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆయన ఆల్బెండొజల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగుల మాత్రలు వేసుకోవడం వలన కడుపులో ఉన్నటువంటి చెడు మలినాలన్నీ, నూలి పురుగులు బయటకు వచ్చి విద్యార్థులు విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యం ఏఎన్ఎం సుకన్య ఆశా వర్కర్లు జ్యోతి స్వప్న ప్రధానోపాధ్యాయులు సుదాకర్ రెడ్డి ఉపాధ్యాయులు లచ్చి రామ్ నాయక్ నరసింహ మల్లేష్ రాణి అంగన్వాడీ టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : జాతీయ నులిపురుగులు నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండలంలోని చిట్యాల ,ఉరుమడ్ల

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ,ఎంపీపీ కొలను సునీత వెంకటేశం గురువారం ప్రారంభించారు. అన్ని అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు 5767 మంది పిల్లలకు ఆరోగ్య సిబ్బంది ద్వారా మాత్రలు వేశామని వైద్యాధికారి తెలిపారు.ఈ కార్యక్రమలలో జడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరి , ఎంపీటీసీ పి. సత్తయ్య , కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య , కోనేటి కృష్ణ , జిట్ట పద్మ బొందయ్యా , పోలేపల్లి సత్యనారాయణ వైద్యాధికారులు డాక్టర్ సయ్యద్ అజాహర్ అహ్మద్, డాక్టర్ సత్య నరేష్, సిహెచ్ఓ పి. శ్రీనివాస చక్రవర్తి,ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, కరుణాకర్ రెడ్డి,సూపర్ వైసర్ ఎస్ వి ఆర్ నర్సమ్మ, హెల్త్ అసిస్టెంట్ రమేష్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చింతపల్లి : ఆరోగ్యవంతమైన పిల్లలకోసం అల్బెండజోల్ టాబ్లెట్ వేయించాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ




చింతపల్లి

శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మెన్, చింతపల్లి జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, ఎంపీపీ కొండూరు భవాని పవన్ అన్నారు.చింతపల్లి మండలం గొడుకొండ్ల వీటి.నగర్, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో , ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాత్రలు అల్బెండజోల్ మాత్రలు పంపిణీచేశారుస.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నులి పురుగుల నివారణ దినం సందర్భంగా నులి పురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ. కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్,డాక్టర్ వంశీ, శ్రీదేవి,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

సాగర్ బ్యాక్‌వాటర్‌లో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

నవతెలంగాణ -దేవరకొండ



దేవరకొండ నియోజకవర్గంలోని నేరేడుగోమ్ము మండలం వైజాగ్ కాలనీ సమీపంలో నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్‌లో బుధవారం వ్యక్తి గల్లంతుకాగా గురువారం మృతదేహం లభ్యమైంది. వివరాల్లోకి వెళితే..దేవరకొండ పట్టణానికి చెందిన జమీరుద్దీన్ నసీమా బేగం దంపతులకు చెందిన కుమారుడు మునీర్(23) బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా గడిపేందుకు వైజాగ్ కాలనీ సమీపంలోని కృష్ణా బ్యాక్ వాటర్‌కు వచ్చారు .ఈ క్రమంలో మునీర్ కృష్ణ వెనుక జలాల్లో ఈత కొట్టడానికి వెళ్లి నీట మునిగి గల్లంతయ్యాడు. దీంతో మునీర్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు .బుధవారం రాత్రి వరకు గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఆచూకీ లభ్యం కాకపోవడంతో గురువారం స్థానిక మత్స్యకారుల సహాయంతో చేపట్టిన గాలింపు చర్యలు మునీర్ మృతదేహం లభ్యమైంది. మునీర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.



నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని సంతకాల సేకరణ

నవ తెలంగాణ -నకిరేకల్

నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ గురువారం సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాలలో ఎస్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్ యాదవ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో వైద్య విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ పరీక్ష పత్రం లీకేజీ వల్ల ఎంతో మది విద్యార్థులకు అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వం స్పందించి నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ ప్రతినిధులు ఏ కుల గణేష్, కొనతం శౌర్య, వెంబడి అఖిల్, శివశంకర్, నవీన్, సాయి గోపి పాల్గొన్నారు.

ప్రతి సోమవారం ప్రజావాణి

నవ తెలంగాణ- నార్కట్ పల్లి

క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా వినతుల స్వీకరణ జరుగుతుందని జిల్లా బీసీ కార్పొరేషన్ సంక్షేమ అధికారి ,మండల ప్రత్యేక అధికారి రమేష్ పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహిం చేందుకు మండల స్థాయిలో మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులతో గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి , రమేష్ ఎంపిడిఓ ఉమేష్ లు మాట్లాడుతూ అన్నీ శాఖల మండల అధికారులు ప్రతి సోమవారము ఉదయం 10.30 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నార్కట్ పల్లి యందు హాజరై ప్రజల యొక్క పిర్యాదులను స్వీకరించి అట్టి పిర్యాదులను 15 రోజులలోపు పరిష్కరించుటకు ఆదేశించినారు. ఈ సమావేశములో , తాసిల్దార్ ఎల్ వెంకటేశ్వరరావు ఎంపీ ఓ సుధాకర్ మండల విద్యాధికారి కూకుట్ల నరసింహ విద్యుత్ ఏఈ కె చంద్రశేఖర రావు మండల వ్యవసాయ అధికారి గిరి ప్రసాద్ , మండల స్థాయి అధికారులు , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శుక్రవారం | జూన్ 21, 2024 | www.navatelangana.com

జులై 7న మాదిగల ఆత్మగౌరవ కవాతు

నవతెలంగాణ-కోదాదరూరల్

జులై 7న మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయాలని ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు రాజన్న మాదిగ కోరారు. గురువారం పట్టణంలోని ఎమ్మెస్ కళాశాలలో ఎమ్మెస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏపూరి రాజు మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించి జులై 7 నాటికి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడి నేటికీ 30 ఏండ్లు పూర్తి చేసుకుంటుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ శ్రేణులు గ్రామ మండల పూర్తిస్థాయి కమిటీలను ఏర్పాటుచేసి తెల్ల షర్టు, బ్లాక్ పాయింట్ డ్రెస్ కోడ్‌తో జులై 7న వరంగల్‌లో జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతుకు అధిక సంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు సిద్దేల శ్రీను మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు మాదిగ, జిల్లా నాయకులు మిట్ట గనుపుల మోషయ్య మాదిగ పాల్గొన్నారు.

23న తొట్ల మల్సూర్ జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ

- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఈ నెల 23న తొట్ల మల్సూర్ జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ సభను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ సంఘం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు తొట్ల మల్సూర్ జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణను ఈ నెల 23న నూతనకల్ మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్‌లో జరుగుతుందని, ఈ సభకి గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు అబ్బగాని బిక్షం, తుమ్మల సైదయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఉయ్యాల నగేష్, పులుసు సత్యం, శిగ వెంకన్న, శిగ శ్రీను, భద్రయ్య పాల్గొన్నారు.

70వేల ఓట్ల మెజార్టీ ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు

- నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందురు రఘువీర్ రెడ్డి

నవ తెలంగాణ-సూర్యాపేట



పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గంలో 70వేల ఓట్ల మెజార్టీ ఇచ్చిన ప్రజలకు కార్యకర్తలు,నాయకులను ముందుండి నడిపించిన రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి కృతజ్ఞతలని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందురు రఘువీర్ రెడ్డి పేర్కొన్నారు. జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ల జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక రెడ్ హౌజ్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి తో కలిసి ఆయన కేక్ కట్ చేసిన అనంతరం విలేఖరులతో మాట్లాడారు.ఈ నెల 24, 25 తేదీల్లో జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో ప్రమాణ స్వీకారం చేసే ముందు దామోదర్ రెడ్డి ఆశీర్వాదం కోసం ఇక్కడ కు రావడం జరిగిందని తెలిపారు.నియోజకవర్గంలో పలు సమస్యలు దామోదర్ రెడ్డి తన దృష్టికి తెచ్చారని అలాగే ఎన్నికల్లో తాను ఇచ్చిన హామీలు కూడా అమలు చేసేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆదరణ తగ్గిందని చెప్పిన మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కి పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని ఎద్దేవా చేశారు.నల్లగొండ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఓడించిన ప్రజలు ఎంపీ ఎన్నికల్లో డిపాజిట్లు సైతం లేకుండా చేశారని విమర్శించారు.ప్రజల గురించి ప్రజా సమస్యల గురించి మాట్లాడడం మానేసి కాంగ్రెస్ నాయకులను చెప్పుతో కొడతామని మాజీమంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడడం సరికాదని ఆయన మండిపడ్డారు.చత్తిస్గఢ్ కరెంటు ఒప్పందంపై జ్యూడిషియన్ కమిషన్ వేస్తే కమిషన్ను తప్పు పట్టడం ప్రశ్నించడాన్నీ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఆధారాలు, గణాంకాలు లేకుండా మాట్లాడలేమని మీ దగ్గర ఆధారాలు ఉంటే చూపించాలని తమ దగ్గర ఉన్న ఆధారాలు కూడా చూపిస్తామని ఎవరిది తప్పైయితే వారిని ప్రజలు చెప్పుతో కోడతారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని జగదీష్ రెడ్డి ని హెచ్చరించారు. రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో సైతం ప్రజలు కాంగ్రెస్ నాయకులను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.ప్రజల కోసమే ఈ నాలుగున్నారెల్లు పని చేస్తానని చెప్పారు. జిల్లా మంత్రులను, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుకు వెళ్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.సి.సి సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి, నాయకులు కొప్పుల వేనారెడ్డి, చకిలం రాజేశ్వరరావు, అంజాద్ అలీ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్,బైరు శైలేందర్,గండూరి రమేష్, మాణిక్యం, గడ్డం వెంకన్న,చెంచాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ముగిసిన సీపీఐ(ఎం) జిల్లాస్థాయి శిక్షణాతరగతులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల కేంద్రంలోని శ్రీ సత్య ఫంక్షన్‌హాల్లో జరుగుతున్న సీపీఐ(ఎం) జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు గురువారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య హాజరై ప్రసంగించారు. అంతకుముందు పార్టీ కార్యక్రమం(ప్రోగ్రాం) అనే క్లాసును సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పి సోమయ్య బోధించారు. అనంతరం జిల్లా కర్తవ్యాల రిపోర్టును పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రవేశపెట్టారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు ప్రిన్సిపల్ గా వ్యవహరించిన ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, పారేపల్లి శేఖర్ రావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ వీరబోయిన రవి, చిన్నపంగ నరసయ్య, మండల కమిటీ సభ్యులు నెమ్మాది లక్ష్మి, గుంజ వెంకటేశ్వర్లు, మడ్డి అంజిబాబు, గుర్రం గోపాల్ రెడ్డి, కొండమీది రాములు, నెమ్మాది వీరయ్య, ఇరుగు రమేష్, ధనియాకుల శ్రీను, గోపాలదాసు నాగయ్య, సిరిపంగి సోమన్న , బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, డివైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి జె నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి

నవతెలంగాణ-చిలుకూరు

గడిచిన అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని హుజూర్నగర్ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం నుండి బేతవోలు గ్రామం మీదగా జెర్రీపోతుల గూడెం వరకు సింగిల్ రోడ్డు లైను డబల్ రోడ్డు లైన్‌గా మార్చుటకు రూ.16 లక్షలు మంజూరు కావడంతో రోడ్డుకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ తప్పక నెరవేరుస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పక్షపాతి అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ ఎంపీ కుందూరి రఘువీర్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు మండల ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, వైస్ ఎంపీపీ జనపనేని జానకి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు మండల ఎంపీడీవో గిరిబాబు ఆర్ఐ మంత్రిప్రగడ సీతయ్య కోదాడ సిఐ రాము, చిలుకూరు ఎస్సై రాంబాబు, పోలీసు సిబ్బందితో పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.

యువత స్వయం ఉపాధివైపు పయణించాలి

- ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-నాగారం

యువత స్వయం ఉపాధివైపు పయణించి స్వశక్తితో ఎదగాలని మాజీ మంత్రి సూర్యాపేట ప్రస్తుత శాసనసభ్యులు గుంట కండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. గురువారం నాగారం మండలం కేంద్రంలోని నాగారం బంగ్ల గ్రామ శివారులోని జాతీయ రహదారి 365 బి(హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురుగా) గ్రామానికి చెందిన గంట యాదగిరి ఏర్పాటు చేసిన పద్మావతి రెస్టారెంట్ అండ్ దాబాను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ఆధునిక పోటీ ప్రపంచంలో ఆర్థికంగా యువత మంచి మార్గంలో ఎదగాలంటే స్వయం ఉపాధిని ఎంచుకోవడం సరైన మార్గమని అన్నారు. మండల ప్రజలకు రుచికరమైన ఆహారాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణీ వెంకన్న, బీఆర్ఎస్ నాగారం మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్య, ఈదుల కిరణ్, కత్తుల వెంకన్న, చిప్పల పల్లి సోమయ్య, కన్నబోయిన మల్లేష్, మంచినీళ్ళ మహేందర్, అంజి, కుమార్, గంగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బ్రాంచీల పేరుతో నడుపుతున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్



ప్రభుత్వ నిబంధనలను పాటించని,అనుమతులు లేకుండా (బ్రాంచీల) పేరుతో నడుపుతున్న ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (పిడిఎస్ఎఫ్) ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాపారమే లక్ష్యంగా పుట్టుకొస్తున్న ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయన్నారు. వాటిని నియంత్రించడంలో విఫలమైన అధికారులు యదేచ్ఛగా దోపిడికి పాల్పడుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఇదే ఆసరాగా చేసుకొని కనీస వసతులను పాటించకుండా ఒలంపియాడ్,టెక్నో,కాన్సెప్ట్, టాలెంట్, ఇంటర్నేషనల్, ఐఐటి,జేఈఈ అంటూ రకరకాల పేర్లతో తల్లిదండ్రులను మోసం చేస్తూ లక్షలాది రూపాయలు బలవంతంగా వసూలు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవినయ్ కుమార్, ఎస్ నవీన్, ఉదయ్, అరుణ్ పాల్గొన్నారు.

ఊరచెరువు కబ్జాపై సమగ్ర సర్వే

నవ తెలంగాణ- నేరేడుచర్ల

నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె గ్రామ ఊర చెరువు విస్తీర్ణం చుట్టుపక్కల రైతులు ఆక్రమణలు చేయగా జిల్లా కలెక్టర్ కు , మండల తహశీల్దార్ కు ఇరిగేషన్ అధికారులకు చెరువు సొసైటీ సభ్యులు , మరియు గ్రామానికి చెందిన యువకులు పూట్యారి భార్గవ్ సైదులు , సిరికొండ రామకృష్ణ , నాయిని సైదులు లు దరఖాస్తులు ఇవ్వగా ఇరిగేషన్ అధికారుల సిఫారసు మేరకు గురువారం సంబంధిత అధికారులు చెరువు చుట్టూ సర్వే చేపట్టారు. సర్వేయర్ గాయత్రి సర్వే నిర్వహించగా ఇరిగేషన్ ఏ. ఇ. రాజేశ్వరి పర్యవేక్షణలో సర్వేచేయగా సొసైటీ సభ్యులు పలువురు గ్రామస్తులు రైతులు హాజరైనారు. ఇట్టి సర్వే పూర్తి వివరాలు త్వరలో వెల్లడించి హద్దులు నిర్ధారించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వింజమూరు వెంకటయ్య , ఎడవల్లి వెంకటకృష్ణ , సిరికొండ మట్టయ్య , పసుపులేటి నరసింహారావు , యమ గాని రాంబాబు, సిరికొండ నాగయ్య , ఏమ గాని నరేష్ , సిద్ధపంగ సోములు , గజగంటి శ్రీను , నాయిని బాలకృష్ణ , యమగాని వెంకటరమణ , ఎడవల్లి చంద్రయ్య , మరియు రైతులు పాల్గొన్నారు.

వైద్యవిధాన పరిషత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ్
- రేవంత్ రెడ్డి, దామోదర రాజనర్సింహ చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-కోదాదరూరల్

తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో టీవీవీపీ జేఏసీ రాష్ట్ర కోకన్వీనర్ వెలుగు కరుణాకర్ అధ్యక్షతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైద్య విధాన పరిషత్‌ను రద్దుపరచి సెకండరీ హెల్త్ సర్వీసెస్‌గా మార్చాలని, ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా జీతాలు ఇవ్వాలని కోరారు. రిక్రూట్మెంట్ అయిన కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరించాలని, ఐదు అంచెల స్థాయిలో ప్రమోషన్స్ కల్పించాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో డిసిహెచ్ఎస్ కార్యాలయంలో తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని, వైద్య విధాన పరిషత్ కు కేటాయించిన వైద్యశాలలకు, పడకల సంఖ్యను పెంచిన వైద్యశాలలకు క్యాడర్ స్ట్రెంగ్త్ ను ఇవ్వాలని వారు ఈ సందర్భంగా కోరారు. అన్ని క్యాడర్లకు ప్రమోషన్స్ ఇవ్వాలని, 317వ జీవో కింద అలాట్మెంట్ అయినా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల సానుభూతితో సమస్యలు పరిష్కరించుటకు ముఖ్యమంత్రి ఆరోగ్య శాఖ మాత్యులు చొరవ తీసుకొని తమకు న్యాయం చేస్తున్నందుకు తామందరూ వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తొందర్లోనే ఈ అంశాలపై ప్రభుత్వం నిర్ణయం వస్తుందని సమస్య పరిష్కరిస్తున్నందుకు ముఖ్యమంత్రి ఆరోగ్య శాఖ మంత్రికి పాలాభిషేకం చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మమత, హెడ్ నర్సు మంగమ్మ, ఇతర నర్సులు, మినిస్ట్రీయల్ స్టాఫ్ సతీష్, రమేష్, శంకర్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు, ఎరువులు ,పురుగుమందులు నకిలీ విత్తనాల దోపిడీని అరికట్టాలి

నవ తెలంగాణ-మోతే



విత్తనాలు ఎరువులు పురుగుమందు లు నకిలీ విత్తనాల దోపిడిని అరికట్టటతోపాటు పంట రుణాలు మాఫీ చేయాలని ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుం ట్ల సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ వ్యవసాయ పనులు మొదలు పెట్టారని నకిలీలను అదుపు చేయాలని కోరారు రుతుపవనాలు వస్తున్న క్రమంలో విత్తనాల కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు విత్తనాలు ఎరువులు సబ్సిడీపై రైతులకు ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు రైతులకు అన్ని పంటలకు ప్రభుత్వం రైతు బీమా ప్రకటించాలని డిమాండ్ చేశారు సన్నదొడ్డు రకాల తో పాటు రైతు పండించే అన్ని రకాల పంటలకు బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు లేని ఎడల అన్నదాతలను సమీకరించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు .అనంతరం తహశీల్దార్ కార్యాలయానికి వచ్చిన ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్ము వెంకన్న ఆవుల ఎలమంచి కే ఎలమంచి జి బాలాజీ జిలింగ పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



కోదాదరూరల్‌లో..

నవతెలంగాణకు-కోదాదరూరల్

భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. చైర్ పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మెన్ కందుల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కౌన్సిలర్లతో కలిసి కేక్ కట్ చేసి మంత్రి ఉత్తమ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. ఆదేవిధంగా మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు గంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ పీఏసీఎస్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మేనేజర్ రాబిన్, కౌన్సిలర్లు గంధం యాదగిరి, షాబుద్దీన్, మదర్, కర్రి సుబ్బారావు,పెండెం వెంకటేశ్వర్లు, గుండెల సూర్యనారాయణ, వెంపటి మధుసూదన్, మైస రమేష్,నెమ్మది దేవమణి, యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈర్ల నరసింహారెడ్డి, కుక్కడపు నాగరాజు, పులి నాగరాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ బాబు ఆధ్వర్యంలో..

మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు, నెమ్మది. దేవమని, ప్రకాష్ బాబుల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మెన్, సామినేని ప్రమీల, పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావుల చేతుల మీదుగా కేక్ కట్ చేసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నెమ్మది ప్రకాష్ బాబు, దేవమణి, చందు నాగేశ్వరరావు, లైటింగ్ ప్రసాద్, బాగ్దాద్, వంటి పులి శ్రీను, ఎస్ దాని, ముస్తఫా పాల్గొన్నారు.

రక్తదాన కార్యక్రమం..

మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త గోవిందా నవీన్ ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కాగా ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మెన్ కందుల కోటేశ్వరరావు పాల్గొని ముందుగా కేక్ కట్ చేసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో20 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తం దానం చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త గోవింద నవీన్, నరేష్, కౌన్సిలర్ గంధం యాదగిరి, యూత్ ప్రెసిడెంట్ నిఖిల్, అమీర్, సుమన్, సాయి, మాతంగి సైదులు, వెంకటేష్ పాల్గొన్నారు.

పాలకీడు: మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను పాలకీడు మండలంలో ఆ పార్టీ నాయకత్వం ఘనంగా నిర్వహించింది. పవిత్ర జాన్ పహాడ్ దర్గాలో ఎంపీపీ గోపాల్ నాయక్, జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్, మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థినులకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ వి సుబ్బారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహారావు, ప్రధాన కార్యదర్శి నిమా నాయక్, వైస్ ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్, బెట్టెతండా, పాలకవీడు మాజీ సర్పంచ్ లు మోతిలాల్ నాయక్ బూశిపల్లి వెంకటరెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, సైదులు, నాగరాజు, నాగయ్య, సుబ్బగౌడ్, నాగేశ్వరరావు, సందీప్, రాము, మధు నాయక్, శ్రీకాంత్, శేషు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్ నగర్‌టౌన్: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం పట్టణంలోని 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మున్సిపాలిటీ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ముత్యాలమ్మ అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన



హుజూర్‌నగర్ టౌన్..

రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, ఎరగాని నాగన్న, కస్తాల శ్రావణ్ కుమార్, అట్లూరి హరిబాబు, నర్సింగ్ వెంకటేశ్వర్లు, జక్కుల మల్లయ్య, చిట్యాల అమర్నాథరెడ్డి, జక్కుల వీరయ్య, చింతకాయల రాము, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మాత్యులు కెప్టెన్ నలమాధవ్ ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొనతం వెంకటరెడ్డి మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ లు కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రణపంగా నాగయ్య షేక్ బాషా సోమప్ప దేవాలయ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ మత్స్య సొసైటీ చైర్మన్ యామిని వీరయ్య నాయకులు చిన్న సీతారాం రెడ్డి కుంకు శ్రీను అమరారపు భరత్ పాండు నాయక్ మచ్చ శ్రీను ఆదిరెడ్డి ఖాదర్ బాషా గజ్జల కోటేశ్వరరావు జంగిలి వెంకటేశ్వర్లు పిల్లుట్లవెంకన్న మామిడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం

నవతెలంగాణ-మునగాల



నాగారంలో..

మండలంలోని మాధవరం గ్రామంలో గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరం ఎంఎల్ హెచ్ పి శిరీష్ మాట్లాడారు. నులిపురుగుల బారిన పడిన పిల్లలు అనేక అనారోగ్య సమస్యలతో బాధపడతారని చెప్పారు. ముఖ్యంగా రక్తహీనత, పోషకాహారలోపం ఆకలి లేకపోవడం, బల హీనత, ఆందోళన, కడుపునొప్పి, వికారం, వాంతులు, బరువు తగ్గడం లాంటి లక్షణాలు కలిగి వుంటారని గుర్తుచేశారు. ఈ సమస్యల నుండి రక్షించుకోవాలంటే ఆల్బెండెజోల్ మాత్రను తప్పని సరిగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాధవరం పాటు శాల హెడ్ మాస్టర్ నవీన్ రెడ్డి,పిహెచ్ ఎన్ శారద, ఎఎన్ఎం శాంతమ్మ, లింగయ్యఆశ వర్కర్ కుంభం లక్ష్మి, మేడం రమణ, ఎడబ్లూసి టీచర్స్ అనితా, సదాలక్ష్మి పాల్గొన్నారు.

నాగారం: అల్బెండజోల్ మాత్రలు నులి పురుగులను నివారించి పిల్లల శారీరక పెరుగుదలకు వారి ఆరోగ్యానికి ఉపయోగపడతాయని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి పెండెం వెంకటరమణ అన్నారు. జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాల నాగారంలో విద్యార్థులకు ఆల్బెండజోలు మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి మల్లయ్య, మెడికల్ ఆఫీసర్ హర్షవర్ధన్, ఏఎన్ఎం నాగమ్మ, ఉపాధ్యాయులు వెంకట మల్లు వీరేష్ మరియు ఆశలు రేణుక, రోజా పాలు ఉన్నారు.

తిరుమలగిరి : నులిపురుగుల నివారణతోనే విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు అన్నారు. నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని 8వ వార్డు ప్రాథమిక పాఠశాలలో మరియు గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల పొట్టలో నులిపురుగులు చేరితే రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని.. వీటికి నివారణగా వైద్యుల సూచనల మేరకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని అన్నారు. రెండు నుండి 19 ఏళ్లలోపు పిల్లలందరూ తప్పకుండా ఈ మాత్రలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని మల్లెల వందన,మున్సిపల్ కమిషనర్ రామదుర్గా రెడ్డి, సి హెచ్ ఓ బిచ్చు నాయక్, పాఠశాలల ఉపాధ్యాయులు ఆశా వర్కర్స్, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.


చివ్వేంల: నులిపురుగులను నివారిస్తేనే పిల్లలందరూ ఆరోగ్యం ఉంటారని ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పాఠశాలలో హాజరైన విద్యార్థులకు ఆల్బెండజోలే టాబ్లెట్స్ అందించారు. 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరూ టాబ్లెట్స్ నమిలి మింగాలని నులిపురుగుల నివారణ కు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని బహిరంగ మలవిసర్జన చేయరాదని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలను మట్టిలో ఆడకుండా చూసుకోవాలని వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ జి భవాని, ఉన్నత పాఠశాల హెచ్ఎం కళావతి, హెల్త్ సూపర్వైజర్ శిరోమణి, ఏఎన్ఎం భిక్షమమ్మ, పాఠశాల సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా, ప్రోగ్రామ్ ఆఫీసర్ జయ, డాక్టర్ నాగిణి మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల వయసు వరకు ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవచ్చని అన్నారు. కడుపులో నులి పురుగులు ఉండటం వల్ల పిల్లలలో ఎదుగుదల ఉండదని,తరచూ వారు అనారోగ్య బారిన పడతారని తెలిపారు.రౌండ్ వార్మ్,విప్ వార్మ్,హుక్ వార్మ్ అనే నులిపురుగులు పిల్లలు తరచుగా మట్టిలో ఆడుకున్నప్పుడు,గోళ్లను నోటితో కొరికినప్పుడు ఈ నులి పురుగులు పిల్లల ప్రేగుల్లో ప్రవేశించి, పోషకాహారాన్ని పిల్లలకు అందకుండా చేస్తాయన్నారు.దీంతో పిల్లల్లో రక్తహీనత,ఎదుగుదల లేకపోవడం,చురుకుదనం లోపిస్తుందన్నారు.ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా కడుపులో ఉన్న నులిపురుగులు తొలగిపోతాయన్నారు. విద్యార్థులు తరచూ చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని, ఆరుబయట ఆడుకునేటప్పుడు పాదరక్షకలు ధరించాలని,వేడిగా ఉన్నఆహారాన్ని తీసుకోవాలని,తాజాగా ఉన్న పండ్లను తినాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి,కౌన్సిలర్ రణపంగ నాగయ్య, ప్రధానోపాధ్యాయులు మధు, వైద్య సిబ్బంది శ్రీనివాస్, శ్యాంసుందర్ రెడ్డి, నరసయ్య,సునీత,తదితరులు పాల్గొన్నారు.

సాగర్ కాలువలకు సీసీ లైనింగ్ ఏర్పాటు చేయాలి

- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి వినతి

నవతెలంగాణ-చిలుకూరు



నాగార్జునసాగర్ ముత్యాల బ్రాంచ్ కాలవ క్రింద ఎల్2, ఎల్3 కాలువలకు సీసీ లైనింగ్ ఏర్పాటు చేయాలని టీడీపీ చిలుకూరు గ్రామ అధ్యక్షులు కొండ సోమయ్య అన్నారు. గురువారం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి పలు అంశాలతో కూడిన వినతి పత్రం అందించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్యాల బ్రాంచ్ కాల్వ కింద ఎల్-2, ఎల్-3 నుండి చిలుకూరు సబ్ స్టేషన్ వరకు మూడు కిలోమీటర్ల వరకు సిసి లైనింగ్ ఏర్పాటు చేయనందువలన సాగర్ నీళ్ల క్రింది స్థాయి రైతులకు అందక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువకు ఇరుపక్కల బొంగలు పడి నీళ్ల వృధాగా పోతున్నందున కింది స్థాయికి రైతులకు నీళ్లు అందటం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి కాలువకు ఇరుపక్కల సీసీ లైనింగ్ ఏర్పాటు వీలైనంత త్వరగా చేసి రైతులను ఆదుకోవాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లు సత్యనారాయణ ఎస్కే మస్తాను సిలువేరు నరేష్ కొండా నాగేశ్వరావు హరీష్ మరీదు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం

నవతెలంగాణ-నాగారం

నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని పతంజలి ఆయిల్ పామ్ కంపెనీతుంగతుర్తి డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ పి అశోక్ అన్నారు. నాగారం మండల కేంద్రం లో చీమల వెంకన్న యాదవ్ వ్యవసాయ క్షేత్రం లో నూతనంగా ఆయిల్ ఫామ్ మొక్కలను నాటే కార్యక్రమం ను మొక్కలు నాటి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు తో పాటు పలువురు రైతులు పాలుగోన్నారు.

పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షునిగా నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు మండలం మదర్ డైరీ శారాజిపేట పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షునిగా గురువారం జరిగిన పాల సంఘం ఎన్నికలలో బత్తుల నరేందర్ రెడ్డిని 22వ సారి ఏకగ్రీవంగా డైరెక్టర్లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతుల అభ్యున్నతికి తన వంతు కృషి ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. పాడి రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని అన్నారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సంఘం డైరెక్టర్లకు పాల ఉత్పత్తిదారులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన డైరెక్టర్లుగా మోరిగాడి ఉప్పలయ్య, బత్తుల నరేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి పిన్నింటి భాస్కర్ రెడ్డి నూతన చైర్మన్, డైరెక్టర్లకు నియామక పత్రాలు అందజేశారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని బోగారం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కునూరు సుదర్శన్ గౌడ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి బీజేపీ యాదాద్రి భువనగిరి మాజీ జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్ రావు సమకూర్చిన రూ.10 వేలన ఆర్థిక సాయాన్ని ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏలూరి శ్యామ్, బిజెపి మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ, మిర్యాల రాజ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు మధ్యపురి ఐలయ్య, రచ్చ ఆనంద్, బత్తుల మల్లేశం, రాపోలు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నీట్ పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలి

- నీట్ పేపర్ లీకేజీపై ప్రధానమంత్రి బాధ్యత వహించి రాజీనామా చేయాలి
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



దేశంలో నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి మాట్లాడారు. నీట్ పేపర్ లీకేజీకి ప్రధానమంత్రి పూర్తి బాధ్యత వహించి రాజీనామా చేయాలని, బాధిత విద్యార్థులను ఆదుకోవాలని, ఇందుకోసం సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష లీకేజీపై కేంద్రం స్పందించకుండా, ఎవరైతే గ్రేస్ మార్కులు పొందారో వారి స్కోర్ కార్డులు రద్దు చేసి, వారికి మళ్ళీ రీ-ఎగ్జామ్ నిర్వహించడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కదారి పట్టించడమేనని వారు అన్నారు. దీని వల్లన నీట్ ర్యాంకులు తారుమారు అయ్యి గందరగోళం ఏర్పడుతుందని తెలిపారు. నీట్ పరీక్షపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని వాటిపై సమాధానం చెప్పే బాధ్యత ప్రధానమంత్రి మీద ఉందని వారు అన్నారు. ఎన్‌టిఎ ఏకపక్షంగా వ్యవరిస్తుందని, పరీక్ష కంటే ముందు రోజు బీహార్ రాష్ట్రంలో పాట్నాలో 13మందిని పేపర్ లీకేజీ విషయంలో అరెస్టు చేశారని, హర్యానాలో కూడా ఒకే సీరియల్ నెంబర్ కల్గిన ఎనిమిది మంది విద్యార్థులకు టాప్ ర్యాంకులు వచ్చాయని, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలో కూడా ఇలాంటి లీకేజీ అంశాలు ముందుకొచ్చాయని వాటిపై విచారణ జరపకుండా కేవలం గ్రేస్ మార్కులు మాత్రమే రద్దు చేసి తిరిగి ఎగ్జామ్ పెట్టడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కన పెట్టి విస్మరించడం అవుతుంది అని అన్నారు. తిరిగి ఎగ్జామ్ నిర్వహించి, ఎన్టీఏను రద్దు చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని, వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో నీట్ పరీక్షలు నిర్వహించుకునే అర్హత రాష్ట్ర ప్రభుత్వాలకి ఉండేదని దానిని రద్దుచేసి ఒకే దేశం ఒకే పరీక్ష పేరుతో బీజేపీ పేపర్ లీకేజీలకు పాల్పడడం దారుణమని వారు అన్నారు. వెంటనే నీట్ పేపర్ లీకేజీ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దీనిపై దేశ ప్రధాని నోరు విప్పి సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, దయ్యాల నరసింహ, గడ్డం వెంకటేష్, నాయకులు ఏదునూరి మల్లేష్, బందెల ఎల్లయ్య, కొండ అశోక్, వల్దాస్ అంజయ్య, బోడ భాగ్య, రాంబాబు, సాహిద్, పాలడుగు రవి,రియాజ్, నితిన్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో కనీస వసతులు కల్పించాలి

- అమ్మ ఆదర్శ పాఠశాలల్లో 10 రోజులలో పనులు పూర్తి చేయాలి: కలెక్టర్

నవతెలంగాణ భువనగిరి కలెక్టరేట్



ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిచ్చి చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల్లో కనీస వసతులకు సంబంధించిన పనులు పది రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే జెండగే అధికారులను ఆదేశించారు. గురువారం కాన్ఫరెన్స్ హాలులో ఆయన విద్యాశాఖ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన కనీస వసతుల పనులను సమీక్షించారు. జిల్లాలో 532 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు చేపట్టి 350 పాఠశాలల్లో కనీస వసతులైన త్రాగునీరు, మైనర్ రిపేర్లు, టాయ్లెట్స్ మరమ్మతులు, విద్యుత్ పనులు పూర్తి చేసుకోవడం జరిగిందని, మిగిలిన పాఠశాలల్లో వచ్చే పది రోజుల్లో పనులు పూర్తి కావాలని ఆదేశించారు. పంచాయితీరాజ్, రోడ్లు భవనాలు, టీజీ ఈ డబ్ల్యూ ఐడిసి శాఖల ఇంజనీర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, మండల విద్యాధికారులు, మండల నోడల్ ఆఫీసర్లు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పూర్తయిన పనుల క్యాలిటీ చెక్ చేసి సరిగా లేని చోట తిరిగి సరి చేయాలని, అలాగే వర్షాకాలం కాబట్టి గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీలు పాఠశాలల్లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పాఠశాలల పరిసరాలను పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో కిచెన్, టాయ్లెట్స్ తదితర చోట్ల వర్షాల వలన జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు నిల్వ వుండకుండా చూసుకోవాలని, సీజనల్ వ్యాధులు, అతిసార తదితర వ్యాధుల పట్ల ప్రధానోపాధ్యాయులు జాగ్రత్తలు తీసుకునేలా విద్యాశాఖ అధికారి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె గంగాధర్, జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణరెడ్డి, పంచాయితీరాజ్ ఇఇ వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



మెడ్ సిటీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మెడికల్ క్యాంపు

- క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీటీసీ కర్రె విజయ వీరయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

మండల పరిధిలోని మల్లాపురంలో గురువారం గ్రామ పంచాయతీ ఆవరణంలో మెడ్ సిటీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ ఎంపీటీసీ కర్రె విజయ వీరయ్య ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కర్రే విజయ వీరయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఆరోగ్యమే మహాభాగ్యం అని గ్రామములో ఉన్న ప్రజలందరూ ఈ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. గ్రామంలోని ప్రజలు డాక్టర్లు చెప్పిన సలహాలు, సూచనలు తప్పక పాటిస్తూ ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు దస్తగిరి, భవిత, అక్షయ, బాబుగౌడ్, సురేష్, రఘు, దుద్దురు వెంకటేష్, గుజ్జ ఉపేందర్, శిఖ బిక్షపతి, కర్రె చంద్రశేఖర్, శిఖ శ్రీకాంత్, రాజు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందించాలి

- తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఏఐకేఎంఎస్ ధర్నా

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రైతాంగానికి ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో పత్తి, వరి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఉచితంగా అందించాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు చిర బోయిన రాజయ్య ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆలేరు మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ముందు రైతాంగ సమస్యలపై ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య, కుమార్‌లు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు రెండు లక్షల రూపాయల రుణ మాఫీని అమలు చేస్తామని, రైతు బీమా, వరి ధాన్యంకు ఐదు వందలు బోనస్ ఇస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి నేటికీ ఆచరణ కరువైందని పేర్కొన్నారు. రైతు బంధు ఎన్ని ఎకరాల వరకు ఇస్తారు అనే విషయంలో ఇప్పటికీ నిర్దిష్టమైన నిర్ణయాన్ని ప్రకటించకుండా రైతు బంధు పూర్తిగా రైతులకు అందడం లేదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను యుద్ధప్రాతిపదికన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బర్మ బాబు, జిల్లా, డివిజన్ నాయకులు కొమ్మిడి గోపాల్ రెడ్డి, చిర బోయిన కొమురయ్య, ఇక్కిరి కుమార్, శికిలం వెంకటేష్, ఓరుగంటి మైసయ్య, కుండే బీరుమల్లయ్య, వంగాల నర్సింహారెడ్డి, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, బర్మ సుజాత, గోవింద్ పరమేష్, కొమ్మిడి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులను మరోసారి మోసగించిన మోడీ ప్రభుత్వం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

రైతులను కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మరోసారి మోసం చేసిందని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి విమర్శించారు. గురువారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసు అమలు చేయాలని, రైతుల పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించాలని కోరుతూ ఢిల్లీలో 275 రోజులు ధర్నా చేసినట్లు ఆయన గుర్తు చేశారు. రైతుల ఆందోళనలను ప్రధానమంత్రి హేళనగా మాట్లాడారన్నారు. చైనా ఏజెంట్లని, కాశ్మీర్ ఉగ్రవాదులనీ, దేశద్రోహులని నిందలు మోపారన్నారు. 750 మంది రైతులు చనిపోయారన్నారు. ఎట్టకేలకు దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పిస్తానని హామీ ఇచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం మోడీ గ్రాఫ్ తగ్గిందని గమనించినాక మళ్ళీ మద్దతు ధర పెంచుతున్నట్టు ప్రకటించిందన్నారు. ఇది కంటి తుడుపు చర్య మాత్రమే అన్నారు. 14 రకాల పంటలకు మద్దతు ధర కల్పిస్తున్నామని మంత్రివర్గ నిర్ణయాన్ని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారన్నారు. ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు, డీజిల్, ట్రాక్టర్ల పరికరాల ధరలు విపరీతంగా పెంచారన్నారు. అతివృష్టి అనావృష్టి రైతాంగాన్ని నీడలా వెంటాడుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వము పెంచిన మద్దతు ధర ఎందుకు సరిపోదు అన్నారు. మరొకసారి ధరలను సమీక్షించాలని కోరారు. లేకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున నిరసనలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.



జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి జిల్లా కేంద్ర పరిధిలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్‌లో గురువారం జాతీయ నులి పురుగుల నిర్మూలనా దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ తోటకూరి యాదయ్య విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం ఉచితంగా ఈ మాత్రలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ స్కూల్ పాఠశాల యజమాన్యం, ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామంలో గురువారం జాతీయ నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వం నులిపురుగుల నివారణ మాత్రలను ఉచితంగా పంపిణీ చేస్తుందని, విద్యార్థులు ఈ మాత్రలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లెపల్లి పిహెచ్సి డాక్టర్ యామిని, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఉపాధ్యాయులు లింగయ్య, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: ఆలేరు పట్టణంలో గురువారం ఆర్‌పిఆర్‌పి, సోషల్ వెల్ఫేర్ పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు పిహెచ్‌సి శారాజీపేట హెల్త్ కమ్యూనిటీ సెంటర్ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణకు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య చేతుల మీదుగా మాత్రలు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సి వైద్యాధికారి డాక్టర్ నవీన్ కుమార్, ఆర్‌పిఆర్‌పి సోషల్ వెల్ఫేర్ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ శీలం సునీత, పిహెచ్సి సూపర్ వైజర్ పెద్ద లక్ష్మి, మోరి గాడి వెంకటేష్, ఎ బాలస్వామి, పాశి కంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి



సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి

నవతెలంగాణ-వలిగొండ

వలిగొండ గ్రామ పంచాయతీ పరిధిలోని మల్లేపల్లి అండర్ గ్రౌండ్ పాడైపోయి రోడ్డుపై మురికినీరు ప్రవహించడం కారణంగా పాడైపోయిన బీటీ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. గురువారం మల్లేపల్లి గ్రామంలో మురికి నీరుపారడంతో పాడైపోయిన బీటీ రోడ్డుపై సీపీఐ(ఎం) వలిగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిర్పంగి స్వామి మాట్లాడుతూ వెలువర్తి, మొగిలిపాక, కెర్చిపల్లి గ్రామాల ప్రజలు నిత్యం వలిగొండ మండల కేంద్రానికి వివిధ పనుల కోసం వచ్చిపోతు ఈ రోడ్డుపై మురికి నీరు పారుతుండటంతో గుంతలుపడి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికే అనేకమంది ప్రయాణికులు ఈ గుంతల్లో పడి గాయాల పాలైనారని అన్నారు. సంవత్సరం నుంచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా.. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని వెంటనే పాడైపోయిన అండర్ గ్రౌండ్ నిర్మాణం చేపట్టి రోడ్డుపై ప్రవహిస్తున్న మురికి నీరు కారణంగా పాడై గుంతలుపడిన బీటీరోడ్డుకు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, పట్టణ నాయకులు వేముల లక్ష్మయ్య, కొండూరు సత్తయ్య, ఎండి షాహిద్, గ్రామ ప్రజలు పల్లెర్ల లక్ష్మయ్య, భిక్షపతి, నరసింహ పాల్గొన్నారు



రికార్డులు పగడ్బందీగా నిర్వహించాలి

అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి: అడిషనల్ డీఆర్‌డీఓ సురేష్

నవతెలంగాణ-రామన్నపేట

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్వహించే ప్రతి పనికి పక్కాగా రికార్డులు ఉండాలని అడిషనల్ డీఆర్‌డీఓ సురేష్ మండల అధికారులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రికార్డులను పక్కాగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల మొదటి వారంలో కేంద్ర రూరల్ డెవలప్మెంట్ మినిస్ట్రీ అధికారులు జిల్లాలో సందర్శించే అవకాశం ఉందని అందరూ అధికారులు తమ శాఖకు సంబంధించిన రికార్డులతో సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా చేయబోయే పనుల గురించి అనగా గుడ్ గవర్నెన్స్, పారామీటర్స్, 7 రిజిస్టర్స్, వర్క్ ఫైల్స్, అలాగే వర్క్ సైట్ బోర్డ్స్ గురించి విపులంగా వివరించారు. ఎంపీడీవో యాకూబ్ నాయక్ మాట్లాడుతూ సోమవారం వరకు అన్ని పనులను అశోక అధికారులు పూర్తి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ, అలాగే టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ అయ్యప్ప దేవాలయం 9వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం, రమాదేవి-సత్యనారాయణస్వామి కల్యాణ మహోత్సవం, సత్యస్వామి వ్రతాలను కామిశెట్టి చంద్రశేఖర్-శ్రీదేవి దంపతులు అంగరంగ వైభవంగా కల్యాణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయకమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్-శైలజ, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు బొడిగె బాలకృష్ణగౌడ్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, తాడూరి పరమేశ్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఉడుగు రమేశ్‌గౌడ్, అంతటి రాము, శంకర్, చింతల సాయిలు, మంచికంటి భాస్కర్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, గుర్రం వెంకటేశం, తిరందాసు జగన్నాథం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కానుగు బాలరాజు, శేఖర్, ఉప్పు అంజనేయులు, లింగాచారి, మధుచారి, కొసనం రాంరెడ్డి, రాజు, నర్సింహ పాల్గొన్నారు.

IN THE COURT OF THE IInd ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT KHAMMAM
I.A.NO. 2/2021 IN O.S.NO. 369/2021

Between:
దేపర శంకర్, తండ్రి : వీరయ్య
....వాది
మరియు
చేగూరి మచ్చగిరి అలియాస్ చిన్న మచ్చగిరి
.... ప్రతివాది

టు,
1) చేగూరి మచ్చగిరి అలియాస్ చిన్న మచ్చగిరి
తండ్రి : ఐమలు, వయస్సు : 50 సం.లు, వృత్తి : వ్యవసాయం, నివాసం : సుందరయ్య కాలనీ, మోత్కూరు గ్రామం & మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా.

పైన పేర్కొన్న వాది తనకు బాకీ వున్న సొమ్ము,వడ్డీ మరియు కోర్టు ఖర్చులతో కలిపి మొత్తం రూ. 37,483/-లు (అక్షరాల ముప్పై ఏడు వేల నాలుగు వందల ఏనబై మూడు) ఉన్న పైకమును రాబట్టుకొనుటకై మీపై పైన తెలిపిన గౌరవ న్యాయస్థానం యందు పైన తెలిపిన దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపించి యున్నను తీసుకొనకుండా మీరు కాలయాపన చేయటమైనది. అట్టి దావా యందు మీ హాజరు కొరకు గౌరవ కోర్టు వారు **ది. 12.07.2024న ఉ.గం. 10.30 ని॥లకు వాయిదా వేసి యున్నారు.** కావున ఆ రోజు మీరు స్వయంగా గానీ, మీ న్యాయవాది గారి ద్వారా గాని జవాబు చెప్పుటకు పైన తెలిపిన న్యాయస్థానం యందు హాజరు కాగలరు. లేని యెడల మీ పరోక్షంగా కోర్టు వారు తీర్పు ఇవ్వబడునని తెలియ జేయడమైనది.

//కోర్టు వారి అనుమతితో//
వాయిదా : 12.07.2024

ఖమ్మం
ది.20.06.2024

మేకల సుగుణరావు
షేక్ ఫిరోజ్
న్యాయవాదులు, ఖమ్మం.

అనుమతుల్లేకుండా నడుపుతున్న పాఠశాల సీజ్



నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో శ్రీ చైతన్య పాఠశాల పేరుతో పాఠశాల ప్రారంభ అనుమతి లేకుండా తరగతులు నిర్వహిస్తుండడంతో గురువారం జిల్లా విద్యాశాఖ ఆదేశానుసారం మండల విద్యాధికారి శ్రీధర్, మండల నోడల్ ఆఫీసర్ టి గోపాల్ రెడ్డి, కలిసి తనిఖీ చేశారు. అనుమతులు లేకుండా తరగతులు నిర్వహిస్తున్నందున విద్యార్థులను. పాఠశాల సిబ్బందిని బయటకు పంపించారు. అనంతరం పాఠశాల కార్యాలయాన్ని సీజ్ చేశారు. అనంతరం మండల విద్యాధికారి మాట్లాడుతూ అనుమతులు లేకుండా అడ్మిషన్లు జరపడం ఫీజులు వసూలు చేయడం నిబంధనలకు విరుద్ధమని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లిదండ్రులు అనుమతులు లేకుండా నడుపుతున్న ఈ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులను చేర్పించి విద్యార్థుల జీవితాలను నాశనం చేయొద్దని సూచించారు.

మానవత్వం చాటుకున్న పోలీసు సిబ్బంది

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



లారీలో ప్రయాణం చేస్తూ గుండె నొప్పితో బాధపడుతున్న వ్యక్తికి గురువారం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ రాచకొండ కమిషనరేట్ పోలీస్ సిబ్బంది సకాలంలో వైద్య సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకెళితే.. ఏపీ రాజమండ్రి కొవ్వూరుకు చెందిన అర్జున్ కుమార్, అతని తండ్రి వెంకటరమణ గురువారం చౌటుప్పల్ టౌన్ తంగడపల్లి ఎక్స్‌రోడ్‌లో ఆంధ్ర నుండి ఓలారీలో వస్తుండగా గుండెనొప్పి వచ్చింది. అటుగా పెట్రోలింగ్ చేస్తున్న చౌటుప్పల్ పిఎస్ బ్లూ కోర్టు సిబ్బంది గుర్తించి అప్రమత్తమై వారిని తమ వాహనంపై చౌటుప్పల్ అర్బన్ హెల్త్ సెంటర్ కి తీసుకెళ్లారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని ఉస్మానియా హాస్పిటల్‌కి తీసుకెళ్లాలని సూచించారు. ఈ విషయంలో సహాయ సహకారాలు అందించిన పోలీసువారికి వెంకటరమణ కుమారుడైన అర్జున్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశాడు. పోలీసు సిబ్బంది మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీస్ గురించి తమ సీఐ అశోక్ రెడ్డి ప్రతిరోజు తమకు రోల్ కాల్ లో చెప్తారని తెలియజేసినారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ వేల్మా అశోక్ రెడ్డి పోలీస్ సిబ్బందిని అభినందించారు.



కార్పొరేట్ విద్యాసంస్థలతో పేద విద్యార్థులకు విద్య దూరం

నవతెలంగాణ-చౌటుప్పల్

కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు అధికంగా పెంచి పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నాయని ఎస్ఎస్‌యుఐ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ అన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో ఆ సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని ప్రయివేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు అడ్మిషన్లు, స్టేషనరీ, పుస్తకాల అమ్మకాలు తదితర అక్రమ దందాలకు అంతే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. గుర్తింపు లేని పాఠశాలలను వెంటనే మూసివేయాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం మండల అధ్యక్షులు బోయ నవీన్, నాయకులు ఎర్ర శ్రీధర్, శ్రావణ్, ఎమ్‌డి.ముజాహిద్, అజయ్, సాయికుమార్, మధు, శివ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని ఎస్సై జి వెంకట శ్రీనివాస్ తెలిపారు. ఆలేరు మండల కేంద్రంలో గురువారం బీసీ వెల్ఫేర్ స్కూల్ ఆవరణలో మత్తు పదార్థాల నివారణ కొరకు విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, కృషి పట్టుదలతో చదువుపై దృష్టి సారించి, తల్లిదండ్రులకు గురువులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. డ్రగ్స్ పదార్థాల సంబంధించి సమాచారం అందినట్లయితే ఉపాధ్యాయులకు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కట్ట మోహన్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమాన్ని విస్మరిస్తే.. గుణపాఠం తప్పదు

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. యాదగిరిగుట్టలో నిర్వహిస్తున్న దళిత హక్కుల పోరాట సమితి మూడు రోజుల శిక్షణా తరగతుల ముగింపు సమావేశం టీ తాళ్లపల్లి లక్ష్మణ్, రమాదేవిలు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. దేశంలో ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని అలా విస్మరించడం కారణంగానే దేశంలో నిరుద్యోగం పేదరికం ఆకలి చావులు పెరిగిపోతున్నాయని అన్నారు. ప్రతి ఎన్నికల్లో కేంద్రంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు అనేక రకాల హామీలను ఇచ్చి వాటి అమలు విషయంలో చొరవ చూపకుండా దాటవేసే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలనరసింహ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరుపాక అనిల్ కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములుతో పాటు జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, బోలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, ఏశాల అశోక్, చెక్క వెంకటేష్, ఎండి ఇమ్రాన్, బబ్బురి శ్రీధర్, సిపిఐ మండల కార్యదర్శి కల్లపల్లి మహేందర్, తాళ్లపల్లి లక్ష్మణ్,గోరేటి రాములు,కాశపాక దయాకర్, ఎల్లంకి మహేష్, పెరబోయిన మహేందర్,ఉప్పుల శాంతి కుమార్, పెరబోయిన బంగారు, అరే పుష్ప, మద్దూరి భాగ్య, మునికుంట్ల నరసమ్మ ఇంజా హేమలత, సుద్దాల సాయికుమార్, చిప్పలపల్లి నవీన్, సూరారం జానీ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | జూన్ 21 , 2024 | www.navatelangana.com

నులి పురుగుల నివారణా మాత్రలు పంపిణీ



నవతెలంగాణ -శాలిగౌరారం

పిల్లలకు సోకే వ్యాధుల పట్ల తల్లి దండ్రులు అప్రమత్తంగా ఉండాలని శాలిగౌరారం మండల వైద్యాధికారిణి %రాఖ% సూర్య శిల్ప కోరారు. గురువారం శాలిగౌరారం జడ్పి స్కూల్ లో నులి పురుగుల నివారణ మాత్రలను విద్యార్థులకు డాక్టర్ సూర్య శిల్ప పంపిణి చేశారు.ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ జోగు సైదమ్మ-శ్రీనివాస్, వైద్య సిబ్బంది వెంకటేశం, రాములమ్మ,మోలుగురి భాస్కర్, అంగన్వాడీ టీచర్ బేకుల సంధ్య, ఆశా వర్కర్ గుణవతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి జానారెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-భువనగిరి

మాజీ మంత్రి మాజీ సీఎల్పీ నాయకులు కుందూరు జానారెడ్డి జన్మదినం సందర్భంగా పీసీసీ డెలిగేట్ ఉమ్మడి నల్గొండ జిల్లా డెవలప్మెంట్ కమిటీ మెంబర్ తంగళ్లపల్లి రవికుమార్ గురువారం శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో పుష్పగుచ్చాలతో సత్కరించారు.



ఎమ్మెల్యే కుంభం జోలికి వస్తే ఊరుకోం

- కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం

నవతెలంగాణ భువనగిరి కలెక్టరేట్

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేసి, ఎమ్మెల్యేలు అప్రతిష్ట పాలు చేస్తే ఊరుకునేది లేదని భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేశం అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 15వ తేదీన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి భువనగిరి మండలం చందుపట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించడంతోనే ఆదినారాయణను సస్పెండ్ చేసిన్నట్లు, ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదని హెచ్చరించారు. గత జిల్లా పరిషత్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఆదినారాయణకి జెడ్పీటీసీగా అవకాశం ఇచ్చి ఆర్థికంగా తోడ్పాటునందించి కాంగ్రెస్ పార్టీలో తగిన గౌరవాన్ని కల్పించిన భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేయడం దురదృష్టకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి వర్కింగ్ అధ్యక్షులు పాశం శివానంద్ చందుపట్ల పిఎసిఎస్ బ్యాంకు చైర్మన్ మందడి లక్ష్మి నరసింహ రెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎల్లంల జంగయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి నుచ్చు నాగయ్య యాదవ్ ,నానం కృష్ణ, చిన్నం శ్రీనివాస్, ఏడు మేకల మహేష్ , బాలేశ్వర్ లు పాల్గొన్నారు

పొత్తూరి చిన్న పట్టాభిదాసు సేవలు మరువలేనిది

- రంగస్థలం సీనియర్ నటులు పొత్తూరి చిన్న పట్టాభిదాసు సంతాప సభ
- హాజరైన రెండు తెలుగు రాష్ట్రాల కళాకారులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



పద్య, సాంఘిక నాటికాల నటశిఖరం నంది..గరుడ.. హనుమ అవార్డుల గ్రహీత పొత్తూరి చిన్న పట్టాభిదాసు భౌతికంగా మన మధ్య లేకపోయినా కళారంగంగా మన మనసులో ఎల్లప్పుడూ జీవించే ఉన్నారని తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ధర్మోరి వెంకటేశ్వర్లు అన్నారు. ఈనెల రెండన అనారోగ్య కారణంగా పొత్తూరి చిన్న పట్టాభి దాసు అకాలమరణం పొందారు. గురువారం మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం అధ్యక్షులు బోయినపల్లి భుజంగరావు అధ్యక్షతన స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో పొత్తూరి చిన్న పట్టాభిదాసు సంతాప సభకు ధర్మోరి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మహామంత్రి తిమ్మరుసు పాత్రలో చిన్న పట్టాభిదాసు జీవించే ఉన్నారని, అనేక సాంఘిక, జానపద నాటకాలు,నాటికలలో పాల్గొని ప్రజలను కదిలింపచేసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ సంతాప కార్యక్రమం లో సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కంబాల శ్రీనివాసు, గిలకత్తుల పుల్లయ్య, రంగనాయకులు, లక్ష్మీనారాయణ, పులి కృష్ణమూర్తి శర్మ, పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ పరిమి రామావతారం మామిడాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సాగులో యాజమాన్య పద్ధతులు అవలంభించాలి

- మండల వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ

నవతెలంగాణ-రామన్నపేట

రైతులు పంటల సాగులో వివిధ యాజమాన్య పద్ధతులను అత్యంత జాగ్రత్త అవలంబించాలని మండల వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ సూచించారు. గురువారం మండలంలోని వెల్లంకి గ్రామంలో పంట నమోదు, పర్యవేక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. నారుమడిని 10నుండి 12 రోజుల వ్యవధిలో 3 దఫాలు దమ్ము చేసి చదును చేసుకోవాలని, నాటు వేసిన తర్వాత పొలంలో 2 మీ.కు ఒక కాలిబాటను తీయాలన్నారు. నారు మడిలో కాండము తొలుచు పురుగు తల్లి పురుగులు, గుడ్ల గుంపులు కనిపించినపుడు వేప నూనెను 5 మి.లీ ఒక లీటరుకు చొప్పున పిచికారీ చెయ్యాలని వివరించారు. నీటి యజమాన్యం, ఎరువుల యజమాన్యం, కలుపు యాజమాన్యం ఇలా అన్ని రకాల యాజమాన్యాలను జాగ్రత్తగా ఆవలంబించాలన్నారు. నారు పెంపకంలో ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కృష్ణ, రైతులు ఎల్లయ్య, గణేష్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

బెజ్జం బాలకృష్ణకు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాకు స్కూల్ గేమ్స్ కార్యదర్శిగా నూతనంగా ఎంపిక కాబడిన బెజ్జం బాలకృష్ణని జిల్లా యువజన క్రీడల అధికారి కె. దనంజనేయులు తమ కార్యాలయములో సన్మానిచారు. జిల్లా అధికారి మాట్లాడుతూ జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, మరియు అంతర్జాతీయ స్థాయిలో ఈ జిల్లాకు సంబంధించిన విద్యార్థులను క్రీడల్లో తర్ఫీదు ఇప్పించుటకు గాను వీరి కృషి చలా అవసరమన్నారు. తదుపరి తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో నాల్గోవ తరగతిలో ప్రవేశం కొరకు వారి ఆదేశాల ప్రకారం మండల స్థాయి ఎంపికలలో ఎంపికైన బాల/ బాలికలకు ఈనెల 28న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడేన్షియల్ స్కూల్ (బాలుర) భువనగిరిలో నిర్వహించు కార్యక్రమానికి సంబంధించి జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కే ధనంజనేయులు, స్కూల్ గేమ్స్ కార్యదర్శి బెజ్జం బాలకృష్ణ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాలుర) భువనగిరి ప్రిన్సిపాల్ ని కలిసి గ్రౌండ్ ను సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు.

శంకర్ యాదవ్ చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సికింద్రాబాద్‌లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు, తలసాని శంకర్ యాదవ్ ఇటీవల మరణించగా దశదిన కర్మకి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు.



ప్రయివేటు పాఠశాలల్లో ఫీజులు నియంత్రించడంలో విద్యాశాఖ పూర్తి నిర్లక్ష్యం..?

- బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రయివేటు పాఠశాలల ఫీజులను అరికట్టేందుకు విద్యాశాఖ చేస్తున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ చౌరస్తా వద్ద కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మిర్యాలగూడలో ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దందా విచ్చలవిడిగా నడుస్తున్నప్పటికీ కూడా విద్యాశాఖ అధికారులు ప్రైవేటు పాఠశాలలపై ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం సరైనది కాదన్నారు. విద్యని విచ్చలవిడిగా వ్యాపారంగా మార్చిన విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్లపాడి శ్రీనివాస్, చిలకల మురళి యాదవ్, సిద్ధం రాజు, నరేష్, గంగాధర్, జానీ, ఉపేందర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మలి దశ తెలంగాణ ఉద్యమ కారుడు

నవతెలంగాణ -పెద్దవూర

జానహృదయ నేత తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, తెలంగాణ రాష్ట్ర సాధకులు, రాజకీయ కురు వృద్ధులు,మాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డి 78 వ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ లోని ఆయన నివాసం లో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వాసికర్ల వినయ్ రెడ్డి గురువారం కుందూరు జానారెడ్డి ని షాలువతో ఘన సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

రాష్ట్రంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన నూతన విద్యుత్ ట్రాన్స్ఫారాలను, మండలంలోని పల్లెర్ల, పోతిరెడ్డిపల్లి గ్రామాలలో వాటర్ ఫిల్టర్‌లను ఆయన ప్రారంభించారు, కొరటికల్ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శివాలయం దేవాలయానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. అన్ని విధాలుగా మండలాన్ని దశలవారీగా అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఆగస్టు 15 వరకు రైతులకు రుణమాఫీ చేసేందుకు రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ డి ఈ దంతూరి మల్లికార్జున్ ఏఈ ప్రభాకర్ రెడ్డి ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్త పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మ పాపయ్య ఎంపీటీసీలుసోలిపురం మల్లారెడ్డి బండ హంసమ్మ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్ పిఎసిఎస్ డైరెక్టర్లు నోముల వెంకటరెడ్డి, తండ నరసింహ, యాదగిరి, మండల నాయకులు కే అనంతరెడ్డి, ఎం సిద్దులు, కే హనుమంతు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి



- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ రామంజులా రెడ్డికి హామీలను అమలు చేసి ప్రజా సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చారు అన్నారు. ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 150 రోజులు దాటిన కేవలం హామీల వరకే పరిమితం అవుతున్నాయని అన్నారు. హామీలను అమలు పరచకుండా, ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు, ప్రభుత్వం హామీలను అమలు చేయకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలను కొనసాగించి హామీలు అమలు అయ్యే వరకు పోరాడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బందెల ఎల్లయ్య, వల్దాస్ అంజయ్య పాల్గొన్నారు.
ఫొటో పెట్టాలి..

ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడులను నివారించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

గ్రామీణ వైద్యులపై ఇటీవల కాలంలో జాతీయ మెడికల్ కౌన్సిల్ నిర్వహిస్తున్న దాడులను నివారించాలని జిల్లా ఆర్ఎంపీ , పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీ నరసయ్య, జనరల్ సెక్రెటరీ పోలిశెట్టి రాజేందర్ కోరారు. నల్లగొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి గురువారం సూర్యాపేట కు వచ్చిన సందర్భంగా స్థానిక రెడ్ హౌజ్ లో వారు అయిన కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కాంగ్రెస్ పాలనలో గ్రామీణ వైద్యులకు 1273 జీఓ ద్వారా శిక్షణ ఇచ్చినప్పటికీ నేటి వరకు సర్టిఫికెట్లు అందజేయలేదన్నారు. తమకు ఎలాంటి ఆధారం లేకపోవడంతో నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న డాక్టర్లను కూడా జాతీయ మెడికల్ కౌన్సిల్ వారు వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ రఘువీరారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయమై పార్లమెంటు సమావేశాల అనంతరం సంబంధిత మంత్రితో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఉపాధ్యక్షులు రహమతుల్లా, ఎల్లె వెంకటేశ్వర్లు, బెల్లంకొండ దాంగే, చిలువేరు చంద్రయ్య, జరిపోతుల లక్ష్మణ్ గౌడ్, రాజబాబు రెడ్డి, ఎస్.కె నాగుల్ మీరా, ఎం వెంకన్న, నాగరాజు, శ్రీనివాస్ ఉన్నారు.

ప్రజా సేవ చేస్తే గుర్తింపు ఉంటుంది

నవతెలంగాణ- మోతే



ప్రజాసేవ చేస్తే చిరస్థాయిగా గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి అన్నారు గురువారం స్థానిక శ్రీ శక్తి భవనము లో చివరి సర్వసభ్య సమావేశం ఎంపీపీ ముప్పాని ఆశా శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు పదవి విరమణ పొందినంత మాత్రాన బాధపడుద్దని ఐదేండ్లు ప్రజలు ఇచ్చిన తీర్పును మన్నించి ప్రజలకు మీ వంతు సేవ చేశారన్నారు. మండల స్థాయి అధికారులు తమ ఏజెండా పత్రాలను చదివి వినిపించారు .ఈ సందర్భంగా ఎంపీపీ ఆశ మండల పరిషత్ అధికారులతో పాటు సిబ్బంది సహకారంతో మండల ప్రజలకు ఎంతో సేవ చేశారని కన్నీరు పెట్టుకున్నారు ఇంకా పనులు మిగిలి ఉన్నాయని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిజిల్లా చైర్మెన్ గుజ్జ దీపిక యుగంధర్ తమ మండలం తో పాటు మా గ్రామంలో సమస్యలు ఇంకా ఉన్నాయని వాటిని తీర్చడానికి తమ యొక్క సహాయ సహకారాలు అందించాలని ఇరువురి దృష్టికి తీసుకెళ్లారు. జనరల్ బాడీ లో ఎంపీపీ ముప్పాని ఆశ శ్రీకాంత్ రెడ్డి జెడ్పిటిసి పుల్లారావు తో పాటు ఎంపీటీసీలను సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ జనరల్ బాడీలో జెడ్పీ చైర్మెన్ గుజ్జ దీపిక యుగంధర్ ,ఆర్డీఓ ఆర్ వేణుమాధవ, తహసీల్దార్ సంఘమిత్ర ఎంపీడీవో హరి సింగ్ నాయక్ సూపరింటెండెంట్ వెంకటాచారి వ్యవసాయ అధికారి అరుణ, పీఆర్ఏఈ రంగారావు ,ఇరిగేషన్ ఏఈ లింగయ్య మండల విద్యాధికారి కే గోపాల్‌రావు, పశువైద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ,ఏపీవో నగేష్ ,మిషన్ భగీరథ ఏఈలు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి



- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రయివేటు పాఠశాలలు కొనసాగించే విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియా రాజు అన్నారు. గురువారం భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీ చైతన్య ఈ టెక్నో పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా పట్టణంలోని ప్రగతి నగర్‌లో అద్దె గదిలో విక్రయిస్తున్న పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఇతర స్టేషనరీ సామాగ్రిని సీట్ చేయాలని ధర్నా నిర్వహించగా విద్యాశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో మండల విద్యాశాఖ అధికారి నాగవర్ధన్ రెడ్డి ఆ గదిని సీజ్ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు గుర్తింపు లేకున్నా విద్యార్థి తల్లిదండ్రులను మోసగిస్తూ అడ్మిషన్లను తీసుకుంటున్నారని అన్నారు. జిల్లాలో స్కూల్ పర్మిషన్ ఒకటి ఉంటే ఆ స్కూల్ పేరుపైన శ్రీ చైతన్య విద్యాసంస్థలను జిల్లాలో ప్రారంభించారని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లోపం జిల్లాలో కొట్టొచ్చినట్టు కనపడుతుందని తెలిపారు. దాదాపు ఈరోజు చైతన్య ఈ టెక్నో స్కూల్లో సీజ్ అయిన పాఠ్యపుస్తకాల ఖరీదు రూ.35 లక్షల వరకు ఉంటుందని వారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్ పట్టణ నాయకులు ఎండి నేహాల్ భవాని శంకర్, జగన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య సందర్శించారు. విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పారిజాతతో మాట్లాడి పేషంట్ల గురించి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల హాజరు పట్టిక పేషంట్ల నమోదు పట్టిక తనిఖీ చేశారు. హాస్పిటల్‌లోని పెషేంట్ల దగ్గరి వెల్లి సమయానికి డాక్టర్లు మందులు గ్లూకోజులు సరైన టైంకు ఇస్తున్నారా అని ఆరా తీశారు. దవాఖాన సిబ్బంది ప్రవర్తన ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దయ్యాల సంపత్, జుకంటి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి

- ప్రజావాణి మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్. కిరణ్ కుమార్

నవ తెలంగాణ- నకిరేకల్

ఈనెల 24 నుండి ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రజావాణి మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్. కిరణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి సన్నహాక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ఇకనుండి మండల స్థాయిలో కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10 నుండి రెండు గంటల వరకు ఆయా శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజల నుండి స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. తిరిగి మధ్యాహ్నం రెండు నుండి మూడు గంటల వరకు భోజన విరామం, మూడు గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు వచ్చిన ఫిర్యాదులపై పరిశీలన ఉంటుందని తెలిపారు. అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి ఎట్టి పరిస్థితుల్లోనూ గైరాజర్ కావద్దన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఉపాధిహామీ, విద్యా, ఆరోగ్యం, వ్యవసాయం, రెవిన్యూ, ఐకెపి శాఖల సంబంధించిన ఫిర్యాదులను తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు కచ్చితంగా హాజరు కావాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని అర్హులైన వారికి ఈ ప్రజావాణిలో అందేలా చూస్తామన్నారు. మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో పరిష్కారం చూపించలేని సమస్యలను జిల్లా స్థాయి ప్రజావాణికి లేదా కోర్టుకు రిఫర్ చేయనున్నట్లు తెలిపారు ఈ సమావేశంలో స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈఓ నాగయ్య, ఉద్యాన అధికారి విద్యాసాగర్, మండల వ్యవసాయ అధికారి జానీ మియా, వివిధ శాఖల అధికారులు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.



నులి పురుగుల నివారణా మాత్రలు పంపిణీ

నవతెలంగాణ -అర్వపల్లి

మండలంలోని స్థానిక కేజీబీవీ పాఠశాలలో ప్రాథమిక వైద్య శాఖ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణా వారోత్సవాలను పురస్కరించుకొని మాత్రలను విద్యార్థులకు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరమణ పాల్గొని మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్య సిబ్బంది , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నీట్ పరీక్షను రద్దు చేయాలి

- మోడీ దిష్టిబొమ్మ దహనం

మిర్యాలగూడ: నీట్ పరీక్షను రద్దుచేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో గురువారం ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి ఆరిక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే నీటి పరీక్ష పత్రం లీక్ అయ్యిందన్నారు. పరీక్షకు ఒక్కరోజు ముందు బీహార్ రాష్ట్రానికి చెందిన అమిత్ ఆనంద్ అనే వ్యక్తికి పరీక్ష పత్రం అందించారని, ఆ పత్రాలను 30 లక్షలు చొప్పున అమ్ముకున్నారని విమర్శించారు. పరీక్ష పత్రం లీక్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దీనికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిప్రసాద్ కాంగ్రెస్ నాయకులు ఎంఏ సలీం, ఎండి గౌస్, తలకొప్పుల సైదులు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఎండి ఇమ్రాన్, ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండలం కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో 37 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి,జెడ్పీటీసీ వీరమళ్ళ భానుమతి వెంకటేశం, ఎంపీటీసీ సభ్యులు బి.గాలయ్య, తాసిల్దార్ కృష్ణ, ఎంపీటీసీలు ఈసం యాదయ్య, వసంత తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల టాబ్లెట్స్ పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ



జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఈదులగూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ సెంటర్లలో నులిపురుగుల టాబ్లెట్స్ కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, చల్ల నాగమ్మ వెంకన్న, బండి యాదగిరి పంపిణీ చేశారు. ఈ టాబ్లెట్స్ ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలకు వేశారు. నులిపురుగుల టాబ్లెట్స్ గురించి పిల్లలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం అబిదా బేగం, అంగన్వాడి టీచర్ బొందు పార్వతి, ఆశా వర్కర్లు నవ్య, స్రవంతి స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

24 నుండి ప్రజావాణి కార్యక్రమం

నవతెలంగాణ -చిట్యాల టౌన్

ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 24 నుండి మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి శ్రవణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్సీ జయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో నలగొండ కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు అసౌకర్యంగా ఉండటంతో ప్రతి సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి గ్రీవియన్స్ సెల్ కార్యక్రమం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉంటుందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు అందుబాటులో ఉండి అర్జీలను స్వీకరించి వాటికి రసీదులను ఇస్తారని తెలిపారు. ఈ దరఖాస్తులను 15 రోజుల్లో పరిష్కరిస్తారని తెలియజేశారు. ఈ సమావేశంలో తహసీల్దార్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్, ఎలక్ట్రిసిటీ ఏ ఈ, ఎంపిఓ , ఎంఎస్ఓ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రజలకు తాగు నీటి కొరత రాకుండా చూడాలి

నవతెలంగాణ- దేవరకొండ

దేవరకొండ పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ అన్నారు.గురువారం మున్సిపల్ చైర్మన్ ఆల్లంపల్లి నర్సింహా పిలుపు మేరకు మిషన్ భగీరథ నీటి శుద్ధి చేసే పంప్ హౌస్ ను సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.దేవరకొండ ప్రజలకు 24 గంటలు త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.త్రాగునీటి సమస్యలు నా దృష్టికి రావొద్దని,అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు.

ధరణి దరఖాస్తుల పరిష్కారంలో జాగ్రత్త అవసరం

- సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
- రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ధరణి దరఖాస్తుల పరిష్కారంలో జాగ్రత్తగా ఉండాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అధికారులకు సూచించారు.గురువారం ఆయన కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో ధరణి సమస్యలపై కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధిపతులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ధరణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, మిస్సింగ్ సర్వే నెంబర్స్, పెండింగ్ మ్యుటేషన్స్, కోర్టు కేసులు, తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ఏ మాడ్యూల్ వచ్చినప్పుడు ఏ అంశాలను పరిశీలన చేయాలి అనే విషయాలతో రిమార్క్స్ తప్పులు లేకుండా రాయాలన్నారు. సమస్యలు ఎక్కడున్నాయో గుర్తించి చెక్ లిస్టులో పొందుపరచాలని



సూచించారు. ధరణి సమస్యల పరిష్కారంలో ఏ అనుమానం వచ్చిన తాము అందుబాటులో ఉంటామని, జాగ్రత్తగా, క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు సత్వరమే పరిష్కారం అందేలా చూడాలని ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో కలెక్టరేట్లోని విభాగాల అధిపతులు సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి నియంత్రణ చర్యలు చేపట్టాలి

- డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



రాష్ట్రంలో గంజాయి నియంత్రణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించినప్పటికీ నియంత్రణ చర్యలు ప్రారంభించడంలో విఫలమయ్యారని వెంటనే గంజాయి నియంత్రణ చర్యలు చేపట్టాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం హనుమాపురం గ్రామంలో యువజన సర్వే సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా హైదరాబాద్ నగరానికి కూతవేటు దూరంలో ఉందని జిల్లాలో యదేచ్ఛగా గంజాయి సరఫరా జరుగుతుందని దీని ద్వారా గ్రామాలలో యువత ముఖ్యంగా చదువుకున్న యువత చెడుదారులు పట్టి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వారు అన్నారు. వెంటనే ఎస్వోటీ అధికారులు, పోలీస్ యంత్రాంగం గంజాయి మీద ప్రత్యేక దృష్టి పెట్టి నియంత్రణ చర్యలు వెంటనే ప్రారంభించాలని వారన్నారు. వీరితోపాటు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్, నాయకులు ప్రశాంత్, బుచ్చిరెడ్డి, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

'కాల్వకు గైడ్‌వాల్ నిర్మించాలి'

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామంలోని సిరిపురం నుండి వెలిమినేడు గ్రామంకు వెళ్లే దారిలో ఉన్న ధర్మారెడ్డి కాలువపై కల్వర్టుపైన రోడ్డుకు ఇరువైపులా గైడ్‌వాల్ లేకపోవడంతో ప్రమాదకరంగా మారిందని వెంటనే గైడ్వాల్ నిర్మించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహా ప్రభుత్వాన్ని కోరారు. గురువారం వెల్లంకి గ్రామ ధర్మారెడ్డి పల్లి కాలువ వద్ద ప్రమాదకరంగా మారిన కల్వర్టును స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. అలాగే వెలిమినేడు నుండి సిరిపురం మీదుగా తుమ్మలగూడెం అలాగే పెద్ద కాపర్తి నుండి సిరిపురం వరకు బీటీ రోడ్డు మంజూరు చేయించి ప్రజలు పడుతున్న ఇబ్బందులు తీర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ చేనేత విభాగం నాయకులు గోశిక చక్రపాణి, తెలుగుదేశం పార్టీ బి.సి సెల్ రామన్నపేట మండల అధ్యక్షులు పున్న వెంకటేశం, నాయకులు మాజీ వార్డ్ సభ్యులు సాయని శేఖర్, గాదె జానీ, టిడిపి గ్రామశాఖ అధ్యక్షులు గంజి వీరయ్య, కొంపల్లి వీరేశం, యాదయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ -నల్లగొండ

సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ సూచించారు.గురువారం జిల్లా కేంద్రంలోని వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి,సిబ్బంది పని తీరు, వారి సమస్యలుపై ఆరా తీశారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ,స్టేషన్ కేసుల స్థితిగతులు,పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని క్రైమ్ రేటు ను మరింత తగ్గించేందుకు కృషి చేయాలని, కేసులను త్వరిత గతిన పూర్తిచేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎస్బిడి ఎస్ పి రమేష్, నల్గొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి,1 టౌన్ సీఐ లు సత్యనారాయణ, 2 టౌన్ సిఐ డేనియల్ కుమార్, ఎస్బి సి.ఐ రాఘవరావు, ఎస్సైలు నాగరాజు, సందీప్ రెడ్డి, శంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

- క్లీన్ హోం గ్రీన్ హోం ఆర్గనైజర్ అది మల్ల మనిరాజు

నవతెలంగాణ -నార్కట్‌పల్లి



పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అనిక్లీన్ హోం గ్రీన్ హోం ఆర్గనైజర్ అది మల్ల మనిరాజు పేర్కొన్నారు. క్లీన్ హోం గ్రీన్ హోం ఆర్గనైజర్ అది మల్ల మనిరాజు ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతలో భాగంగా గురువారం మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల ఆవాస గ్రామమైన కొత్తగూడెం గ్రామంలో ఎంపీపీ ఎస్ కొత్తగూడెం పాఠశాల విద్యార్థుల చేత మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ భాను ప్రకాష్ మాట్లాడుతూ పిల్లలు పెద్దలు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క అయినా నాటి సంరక్షించే బాధ్యత తీసుకొని పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో తడకమల్ల వేణుగోపాలరావు, గుత్తా మౌనిక,తదితరులు పాల్గొన్నారు.

24న కలెక్టరేట్ ముట్టడి

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

రాష్ట్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 24న జరిగే జిల్లా కలెక్టరేట్ల ముట్టడిని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య అన్నారు. గురువారం సుందరయ్య భవనంలో మధ్యాహ్న భోజన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మధ్యాహ్న భోజన కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కరించాలని వారు అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పసుపుల బుచ్చమ్మ , వసంత, వరమ్మ లక్ష్మీ లలిత, కృష్ణ పాల్గొన్నారు.

ఉద్యమ ఫలితమే మిర్యాలగూడకు సబ్ కలెక్టర్ నియామకం

నవతెలంగాణ-మిర్యాలగూడ

పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమైన పట్టణాలకు జిల్లా సబ్ కలెక్టర్ నియామకం చేయడం మిర్యాలగూడ జిల్లా కోసం చేసిన పోరాట ఫలితమేనని మిర్యాలగూడ జిల్లా సాధన సమితి స్టీరింగ్ నాయకులు మాలోత్ దశరథ్ నాయక్, మారం శ్రీనివాస్, మాడుగుల శ్రీనివాస్,బెజ్జం సాయి లు చెప్పారు. గురువారం అమరవీరులకు నివాళ్ళు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉన్న మిర్యాలగూడను జిల్లా చేయాలని కోరుతూ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో సంవత్సరంపైగా ఉద్యమం చేసినట్లు చెప్పారు.ఎన్నికల సమయంలో అన్ని జిల్లా ఏర్పాటు కోసం హామీ ఇచ్చాయని అందులో బాగంగా పరిపాలన సౌలభ్యం పేరుతో సబ్ కలెక్టర్ ను నియమించడంతో ప్రజలకు అన్ని రకాల సేవలు అందుబాటులో వస్తాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో షోయబ్, నాగభూషణం, జయరాజు, సైదులు, మహేష్, తిరుపతయ్య, యాదగిరి, చంద్రశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీకి విలేకర్ల సన్మానం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

మండల ప్రజల ఆపద్బాంధవుడు ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిని గురువారం మండల ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఎంపీపీ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా వారిని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ కమిటీ మండల అధ్యక్షులు ఏరుకొండ రాము మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండల ప్రజా సేవకులు అయినఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి జర్నలిస్టుల కుటుంబాలకు అడగకముందే ఒక్కో విలేఖరికి మూడు, నాలుగు లక్షల విలువగల హెల్త్ పాలసీ ఇన్సూరెన్స్ లు నాలుగు సంవత్సరాలుగా చేయిస్తూ వారి సమస్యల పట్ల ఎప్పటికప్పుడు సానుకూలంగా స్పందిస్తూ జర్నలిస్టు కుటుంబాలకు అండదండగా ఉంటూ ఎన్నో సేవలందిస్తున్నారని వారి సేవలను మరువలేని అన్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వీలైనంత త్వరలో జర్నలిస్టులకు ప్రభుత్వపరంగా ఇండ్ల స్థలాలు ఇప్పించి, ఇండ్లు నిర్మించే విధంగా వారి సమస్యల పట్ల అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా విలేకరులంతా ఎంపీపీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి ముత్యాలు, ప్రధాన కార్యదర్శి నంద్యాల వెంకటేశ్వర్లు, ఎస్కే మైనుద్దీన్, సిలువేరు శ్రీధర్, చేపూరి కార్తీక్, ముందడి మహేందర్, భూతరాజు సైదులు, ఆంజనేయులు,గిరి గౌడ్, ఖదీర్, సేవ తదితర విలేకరులు పాల్గొన్నారు.



స్వర్ణ దేవాలయంలో చింతల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-భువనగిరి

జిల్లా కేంద్రంలోని స్వర్ణగిరి దేవాలయం శ్రీ వెంకటేశ్వర స్వామిని బీఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ జీఎం మురళీకృష్ణ సాదినేని మధుకర్, కుతాడి సురేష్, వల్లాపు విజయ్, గాజుల నవీన్, దండబోయిన బాలరాజు, కవాడి నవీన్, శ్రీశైలం, నరేష్, శేషు, మోతే మనోహర్ పాల్గొన్నారు

గిరిజన సంక్షేమ శాఖలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులు

- కలెక్టర్ హనుమంతు కె.జెండగే

నవతెలంగాణ భువనగిరి కలెక్టరేట్

గిరిజన సంక్షేమ శాఖలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-1, గిరిజన సంక్షేమ శాఖ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-2, వికలాంగులు , వయోవృద్ధుల సంక్షేమ డైరెక్టరేట్‌లో వార్డెన్ గ్రేడ్-1, గ్రేడ్-2 మ్యాట్రన్ గ్రేడ్-1, గ్రేడ్-2 స్థాయి, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలలో లేడీ సూపరింటెండెంట్ చిల్డ్రన్ హోమ్ వంటి మొత్తం 581 ఉద్యోగాల నియామకము కోసం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాద్ వారు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కంప్యూటర్ ఆధారిత పరీక్ష జూన్ 24 నుండి జూన్ 29 వరకు జరుగుతుందని తెలిపారు. ఈసిబిఆర్‌టి పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. అభ్యర్థులు హాల్ టికెట్ ను కమిషన్ వెబ్ సైట్ నుండి పరీక్షకు 3 రోజుల ముందు నుండి పరీక్ష ప్రారంభమయ్యే వరకు డౌన్ లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు పరీక్షకు వచ్చే ముందు కమిషన్ వెబ్సైట్లో అందుబాటులో ఉన్న మాక్ టెస్ట్ లింక్ https://www.digialm.com:443//OnlineAssessment/index.html ఉపయోగించి మాక్ టెస్ట్ ను క్షుణ్ణంగా ప్రాక్టీస్ చేయాలని సూచించారు. దివ్యాంగ అభ్యర్థులు స్క్రైబ్, పరిహార సమయాన్ని పొందటానికి తప్పనిసరిగా సదరం సర్టిఫికెట్ , అపెండిక్స్-3 పరీక్షా కేంద్రమునకు తీసుకురావలని, అట్టి సదరం సర్టిఫికెట్ అపెండిక్స్-3 లను పరీక్ష రోజు చీఫ్ సూపరింటెండెంట్‌కి సమర్పించాలని తెలిపారు.

నులి పురుగుల నివారణకు కృషి

నవతెలంగాణ- కేతపల్లి

నులి పురుగుల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కేతపల్లి ఎంపీపీ పెరుమాల శేఖర్ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమం లో భాగంగా కేతేపల్లి మండల కేంద్రంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అల్బెన్డజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పెరుమాళ్ళ శేఖర్ మాట్లాడుతూ నులిపురుగుల నవారణ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని చెప్పారు . ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ అర్చన,సి హెచ్ ఓ సుందర్ ఆరోగ్య పర్యవేక్షకులు జగదీష్ రెడ్డి,కమల,ఆరోగ్య కార్యకర్త జానకి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదు'

నవతెలంగాణ -పెద్దవూర

మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులను పట్టించుకోవడం లేదని బీజెపి నియోజకవర్గం ఇంచార్జి కంకణాల నివేదిత రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా రైతుల బాధ పట్టించుకోదని ఇప్పటి వరకు కూడా రైతుబంధు జాడలేదని విమర్శలు చేశారు.రుణమాఫీ ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ ఆగస్టులో చేస్తామని మభ్యపెడుతుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం కిసాన్ సమ్మాన్ యోజన కింద అర్హులైన ప్రతి రైతుకు రూ.2000 రైతుల ఖాతాలో జమ చేయడం చే జరిగిందని తెలిపారు.ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గొప్పతనం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర మండల అధ్యక్షులు ఏరుకొండ నరసింహ, నంద్యాల ప్రవీణ్, పద్మ, పాల్గొన్నారు.

30 పడకల ఆసుపత్రి, పోస్టుమార్టం మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ-మోత్కూర్



మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి, పోస్టుమార్టం మంజూరు చేయాలని కోరుతూ గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ దామోదర రాజనర్సింహకు వినతి పత్రాన్ని అందజేశారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో 30 పడకల ఆస్పత్రి లేక, రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. దూరం ఉన్నా పట్టణాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా ఉంటుందని, పోస్టుమార్టం లేక, రామన్నపేట, భువనగిరికి పంపివ్వాల్సి వస్తుందని, మోత్కూర్‌లో ఏర్పాటు చెయ్యాలని, వినతి పత్రంలో పేర్కొన్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- శాలిగౌరారం

ఈ నెల 24 నుంచి ప్రతి సోమవారం నిర్వహించే మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజలు సహకరించి సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయం శాఖ జిల్లా ఏడీఏ మండల ప్రత్యేక అధికారి రామారావు నాయక్ కోరారు. గురువారం ఎంపీడీఓ రేఖల లక్ష్మయ్య అధ్యక్షతన ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి సన్నాహక సమావేశం తహసీల్దార్ కార్యాలయం లో నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు నాయక్ మాట్లాడుతూ ప్రతీ సోమవారం ఉదయం 10-30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తహసీల్దార్ కార్యాలయం లో ప్రజల నుంచి అర్జీలు తీసుకొని ఒక్కో అర్జీకి విధిగా రశీద్ ఇవ్వాలన్నారు. ఈ సన్నాహక సమావేశం లో డిప్యూటీ తహసీల్దార్ అబ్దుల్ సత్తార్, ఏఓ సౌమ్య శృతి, ఎంఈఓ నాగయ్య,అన్ని శాఖల అధికారులు,పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కమలమ్మ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీనియర్ కమ్యూనిస్టు నాయకులు కోల కిషన్ భార్య కోల కమలమ్మ ఇటీవల మరణించగా.. వారి కుటుంబ సభ్యులను ఆలేరు మాజీ ఎమ్మెల్యే, జెడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, కాళిదాసు, రఘుపతి రెడ్డి, కమలమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు : సీఐ

నవ తెలంగాణ -కొండమల్లేపల్లి

ద్విచక్ర వాహనదారులు పోలీసులు సూచించినటువంటి నియమ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు ఉంటాయని కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ గౌడ్, ఎస్ఐ రామ్మూర్తిలు అన్నారు. గురువారం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా కొండమల్లేపల్లి రహదారిపై నెంబర్ ప్లేట్లు లేకుండా నడుపుతున్నటువంటి 16 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైసెన్సులు లేకుండా బైక్ లను నడిపిన నెంబర్ ప్లేట్ లేకుండా అతివేగంగా నడిపిన, మైనర్లు బైకులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్

నవతెలంగాణ -తుంగతుర్తి



నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు తీసుకొని నులి పురుగుల నుండి రక్షణ పొందాలని మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య,ఎంపీఓ భీమ్ సింగ్ నాయక్ అన్నారు.నులిపురుగుల నివారణ కోసం గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర గిరిజన బాలికల గురుకులంలో నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ మేరకు పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు తీసుకొని నులిపురుగుల బారి నుండి రక్షణ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నీలారాణి,డాక్టర్ లింగమూర్తి,పీహెచ్ఎన్ సైదమ్మ, వైద్య సిబ్బంది భారతి,చారి,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలి

నవతెలంగాణ -తుంగతుర్తి

కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను విడనాడి రైతుల శ్రేయస్సు కోసం పాటుపడాలని ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర రైతు వ్యతిరేక విధానాల మూలంగా నేడు రైతాంగ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందన్నారు. ఖరీఫ్ సీజన్లో నకిలీ విత్తనాలను అరికట్టాలని అందుకు బాధ్యులైన వ్యాపారులపై కఠిన చర్యలు చేపట్టాలనిడిమాండఖ ,ఊశానేజ అనంతరం పలు డిమాండ్లతో కూడిన డిప్యూటీ తహసీల్దార్ నిర్మలకు అందజేశారు ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, ఎస్‌డిఎల్‌సి నాయకులు సంజీవ, మధు, అశోక్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT CHOUTUPPAL
O.S.NO. 73 OF 2024

Between:
1. Muthyala Bhavani W/o.late Muthyala Yesudasu aged about 58 years Occ: Household.
2. Muthyala Rajesh S/o. Late Muthyala Yesudasu aged about 39 years Occ: Business.
Both are R/o.H.No.1-111, Kuchimpudi Near Bus Stand, Pedavegi Mandalam, West Godavari District, AP State.
3. Bellam Punyasree W/o. Bellam Rama Krishna(D/o.Late Muthyala Yesudasu) aged about 39 years Occ :Household R/o.Plot No.4, Padmanabhapuram Colony, Nedamanuru Road, Poranki Rural Krishna District, AP State.
4. Ramisetty Rajyasree C/o. Gangadhar Rao (D/o.Late Muthyala Yesudasu) aged about 38 year Occ : Household R/o.H.No.10-6/23, Padmavathi Garden, Phase III, Poranki Rural, Krishna District, AP State.
5. Kolanu Vijayasree C/o.Kolanu Vidyasagar,(D/o.Late Muthyala Yesudasu) aged about 35 years Occ:Household R/o.Flat No.501, 5th Floor, Mahithas Green Ooks, Near Chary School, Krushninagar, Miyapur, Hyderabad. ....Plaintiffs
AND
1.The Tahsildar/Mandal Revenue Officer, Choutuppal Mandal
2. All concerned ....Defendants
To
All concerned

NOTICE

General public is hereby informed that the above named plaintiffs filed the above suit for declaration of status to declare them as the legal heirs of deceased Muthyala Yesudasu and for declaration of title /ownership to the property in their favour in respect of suit schedule property i.e. plot No.1825 admeasuring 266.66 sq.yards in Sy. No.102 part situated at Toopranpet Village Choutuppal Mandal Yadadri Bhuvanagiri District. The said case is stands posted to 3.7.2024 for the appearance in any one is interested in the above matter he/she may appear personally or through an Advocate before the Hon'ble Court on 3.7.2024 at 10.30 a.m. and submit their case.
Hence, this Notice.
// BY ORDER OF THE HON'BLE COURT //
JELLA RAMESH
ADVOCATE: CHOUTUPPAL.
CELL:9848668634.
DATE: 20-6-2024.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు సూర్యాపేట నందు
O.S.No.137/2023
మధ్య:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూర్యాపేట మెయిన్ బ్రాంచ్ ....వాది
మరియు
శ్రీ దుర్గ శ్రీనివాస గ్లాస్ ప్లైవుడ్ హార్డ్వేర్ Pro: శ్రీరాముల జగదీష్ తండ్రి: భీమయ్య, వయస్సు:32 సం॥లు,వృత్తి: వ్యాపారం, నివాసం: ఇం.నెం.1-4-176/ఇ, కె.కె. రోడ్, మమత రెస్టారెంట్ ఎదురుగా,సూర్యాపేట. ....పిర్యాదుదారుడు
సమన్లు :
పై వారి బ్యాంకు డబ్బులు రాబట్టుట కొరకై పై కోర్టులో మీ పైన దావా వేసినారు. మీకు పలుమార్లు సమన్లు పంపిననూ అందక తిరిగి వచ్చుచున్నవి. కావున బ్యాంకు వారికి రావాల్సిన డబ్బు రూ.10,05,338/- (పది లక్షల అయిదు వేల మూడు వందల ముప్పై ఎనిమిది రూపాయలు) మరియు వడ్డీ రాబట్టుకొనుటకై మీ పైన దావా వేసినారు. అట్టి కేసు వాయిదా తేది:31.07.2024 న కలదు. కావున పైన తెలిపిన కోర్టు నందు మీరు ప్రత్యక్షంగా గాని వకీలు ద్వారా కానీ ఉదయం 10.30 గం॥లకు పైన తెలిపిన కోర్టు నందు హాజరుకావలెను. లేని యెడల కేసును పరోక్షంగా తీర్మానించబడును.
(కోర్టువారి అనుమతితో)
ఇట్లు
దంతాల శ్రీనివాసులు నాయుడు
బి.ఏ.,బి.ఎల్.
అడ్వకేట్ మరియు నోటరీ,
సూర్యాపేట,సెల్:9848431079.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది
నేను అనగా దోమలపల్లి సుగుణమ్మ భర్త: రంగారావు, గాంధీనగర్, నల్లగొండ. తేది: 18.06.2024 న ప్రకాశం బజారు నుండి సొంత ఇల్లు గాంధీనగర్‌కు ఆటోలో వెళ్తుండగా మార్గమధ్యంలో డాక్యుమెంట్ నెం.5831/2001 నెంబర్ గలది పోయినది. దొరికినవారు సెల్:8886146456 కు తెలియజేయగలరు.

శ్రీయుత గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి కోర్టు: మిర్యాలగూడ
O.S.No. 227 OF 2019
మధ్యన:
సిహెచ్.అప్పారావు ....వాది/Plaintiff
AND
మందుల గణేష్ కుమార్ శ్రీమతి Repby మందుల పద్మ మరియు 3 ఇతరులు
....ప్రతివాదులు/Defendants
1. మందుల పద్మ భర్త: లేట్ గణేష్ కుమార్
2. మందుల సందీప్ కుమార్ తండ్రి: లేట్ గణేష్ కుమార్
3. మందుల సతీష్ కుమార్ తండ్రి: లేట్ గణేష్ కుమార్
4. మందుల స్వప్న తండ్రి: లేట్ గణేష్ కుమార్
పై వారందరి నివాసం ఇం.నెం.19-666,మందులవారి వీధి, మిర్యాలగూడ పట్టణం మరియు మండలం, నల్లగొండ జిల్లా.
సదరు పైన తెలుపబడిన వాది తనకు మందుల గణేష్ కుమార్ వద్ద నుండి రావల్సిన మొత్తమును రాబట్టుకొనుటకు పై దావాను పైన తెలిపిన వారందరి మీద గౌరవ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు మిర్యాలగూడ నందు దావా వేసియున్నారు. అట్టి దావాకు సంబంధించిన సమన్లు నోటీసులు వారికి తామీలు కావటం లేనందు వలన ఈ ప్రకటనను జారీచేయనైనది. కావున సదరు పైన తెలుపబడిన ప్రతివాదులు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా కానీ తేది. 21.06.2024 నాడు ఉ.10.30 గం॥లకు లగాయతు హాజరుకాగలరు. లేని యెడల తమరి పరోక్షమున కేసును కోర్టువారు నిర్ణయించగలరు.
(కోర్టువారి అనుమతితో)
I.MANJUNATH M.A.,MCA,LLM.
Advocate,Miryalaguda.
Nalgonda Dist. Cell: 8008688188.
తేది:20.06.2024
మిర్యాలగూడ.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామన్నపేట గారి న్యాయస్థానంలో
I.A.No.245/2022
IN
O.S.No. 281/2007
Between:-
ప్రజ్ఞాపురం యాదమ్మ ....వాది
మరియు
దడిపల్లి దాస్ మరియు ఇతరులు
....ప్రతి వాదులు
శ్రీమతి ప్రజ్ఞాపురం యాదమ్మ భర్త నాగయ్య గ్రా: ఇస్కిళ్ల మం: రామన్నపేట జిల్లా యాదాద్రి భువనగిరి గారు ఈ క్రింద పేర్కొన బడిన ప్రతి వాదులపై రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ గారి కోర్టులో I.A. No.245/2022 IN O.S.No. 281/2007 లో పిటీషన్ వేసియున్నారు.
1) దడిపల్లి దాస్ తండ్రి: చంద్రయ్య గ్రా॥ నార్కట్‌పల్లి, జిల్లా నల్లగొండ.
2) ప్రజ్ఞాపురం శోభ భర్త: గణేష్, గ్రా॥ నార్కట్‌పల్లి, జిల్లా నల్గొండ.
3) దోమ్మలపాటి అండాలు భర్త:సూరయ్య, గ్రా॥చందంపల్లి,మం॥ నకిరేకల్ ,జిల్లా: నల్లగొండ.
4) మారుపాకల రమేష్ తం. ఆంజనేయులు, Plot No.సాహెబ్ నగర్ రోడ్, వనస్థలి పురం ,జిల్లా రంగారెడ్డి.
కావున తేదీ 03.07.2024 ఉదయం 10:30 గంటలకు పై ప్రతివాదులు పై కోర్టు వారి ముందు ప్రత్యక్షముగా గాని వకీల్ ద్వారా గాని హాజరుకావలెను. లేనియెడల ప్రతివాదుల పరోక్షంలో తీర్పు కాగలదు.
(కోర్టువారి అనుమతితో)
ఇట్లు
దూశర్ల నరేందర్ రావు B.Sc. LL.B.,
వాది తరపు న్యాయవాది, రామన్నపేట.
జిల్లా:యాదాద్రి భువనగిరి.
సెల్:98492 75563.

PUBLIC NOTICE
All the public in general are here by informed that one Sri Alugu nuru Mallesh, S/o. Yallaiah, R/o. Bopparam Village of Athmakur (S) Mandal proposing to mortgage his/ her owned schedule property in faovur of Shriram Finance Ltd., Suryapet Branch towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim/charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.
SCHEDULE OF THE PROPERTY
Vacant place to an extent of 200 Sq. Yards equivalent to 167.22 Sq.Meters in Sy.No. 167 of B.Madharam Revenue Village situated at Ward No.1, Block No.8, within the limits of Suryapet Municipality, Suryapet District and bounded by :-
North: Place of Ganduri Ramaswamy
South: Plot of Poosapati Malsoor
East: 30 Feet Road
West: Land of Mallaiah
M.ESHWAR KUMAR
B.Com.,(Hon's.) LL.B.
Advocate & Notary
Suryapet,Cell:9848198660.

MONTESSORI HIGH SCHOOL
Ram Nagar,Bhongir,Yadadri Bhongir Dist.
SSC Board with 24 years of Exemplary Track Record is looking to expand its staff for the following posts:
TEACHERS: Preprimary Teachers Classes I to X. ALL SUB JECTS. ADMIN OFFICER, Librarian, Art & Craft, Karate, Yoga, Music and Dance.
Interested Candidates with excellent communication skills can send their CVs on or before 1st July 2024 to taks. montessori @gmail.com or Contact: 8790001119.